RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises


OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 07 సెప్టెంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:83

# గంగమ్మను చేరిన గణనాథుడు




హైదరాబాద్, సెప్టెంబర్ 6, ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జన శోభాయాత్ర 2 భక్తి ఉత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. 69 అడుగుల ఎత్తైన విశ్వశాంతి మహాశక్తి గణపతి విగ్రహం నిమజ్జన శోభాయాత్ర నిర్విఘ్నంగా పూర్తి అయింది. 71వ ఏడాది జరుపుకుంటున్న ఈ గణేశోత్సవం, లక్షలాది భక్తులను ఆకర్షించింది. హుస్సేన్ సాగర్ సరస్సులో నిమజ్జనం కోసం ఈ శోభాయాత్ర ఉదయం 7:44 గంటలకు ఖైరతాబాద్ మండపం నుంచి బయలుదేరింది. మధ్యాహ్నం ఒకటిన్నర సమయంలో క్రేన్ నెంబర్ 4 వద్ద నిమజ్జనం పూర్తి అయింది. లక్షలాది మంది భక్తులు గణేశుడికి వీడ్కోలు పలికారు. గంగమ్మఒడికి సాగనంపారు. ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశుడు 69 అడుగుల ఎత్తుతో "విశ్వశాంతి మహాశక్తి గణపతి" థీమ్‌తో రూపొందించారు. విగ్రహం చుట్టూ పూరీ జగన్నాథ్ స్వామి, లలితా త్రిపుర సుందరి, లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామి, గజ్జలమ్మ దేవత విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇవి శోభాయాత్రకు అదనపు ఆకర్షణను జోడించాయి. శోభాయాత్ర ఖైరతాబాద్ మండపం నుంచి సెక్రటేరియట్, అబిడ్స్, బషీర్‌బాగ్, లిబర్టీ మీదుగా హుస్సేన్ సాగర్‌లోని క్రేన్ పాయింట్ నంబర్ 4 వద్దకు చేరుకున్న తరవాత నిమజ్జనం పూర్తి అయింది. శోభాయాత్ర ఉదయం 6:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, శుక్రవారం రాత్రి భక్తుల భారీ రద్దీ కారణంగా వెల్డింగ్ పనులు ఆలస్యమవడంతో గంట విళంబంగా 7:44 గంటలకు బయలుదేరింది. "గణపతి బప్పా మోరియా" నినాదాలు, డప్పు చప్పుళ్లు, సాంప్రదాయ నృత్యాలతో శోభాయాత్ర ఉత్సాహకర వాతావరణంలో సాగింది. రోడ్ల వెంట, ఇళ్ల పైకప్పులపై భక్తులు ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. అయితే అనుకున్న సమయానికే నిమజ్జనం పూర్తి చేసేందుకు వేగంగా యాత్రను కొనసాగించారు. శోభాయాత్ర 2.5 కిలోమీటర్ల దూరంలో హుస్సేన్ సాగర్‌లోని నిమజ్జన పాయింట్‌కు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. ఒకటిన్నరకల్లా నిమజ్జనంపూర్తి అయింది. ఈ ఏడాది ఖైరతాబాద్ గణేశ విగ్రహం సహజ మట్టి, సేంద్రీయ రంగులు, గడ్డి ఊకతో రూపొందించారు. ట్యాంక్ బండ్ పై మొత్తం 134 స్టాటిక్ క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. హుస్సేన్ సాగర్‌లో సుమారు 50,000 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి,

ఈ ప్రక్రియ 40 గంటలపాటు కొనసాగుతుందని అధికారులు అంచనా వేశారు. హుస్సేన్ సాగర్‌తో పాటు 20 ప్రధాన సరస్సులు, 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం జరిగేలా ఉఊఓఅ ఏర్పాట్లు చేసింది, దీనివల్ల సహజ జలవనరులపై ఒత్తిడి తగ్గింది. ఖైరతాబాద్ బడా గణేశుని నిమజ్జన శోభాయాత్ర హైదరాబాద్‌లో భక్తి, సాంస్కృతిక సంబరాలకు ప్రతీకగా నిలిచింది. లక్షలాది భక్తులు, భారీ భద్రత, పర్యావరణ హిత ఏర్పాట్లతో ఈ ఉత్సవం దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా మారింది. ఈ శోభాయాత్ర హైదరాబాద్ యొక్క సామాజిక, సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తూ, భక్తులకు మరపురాని అనుభవాన్ని అందించింది.

**శోభాయామానం..శోభాయాత్ర**

హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ గణేష్ మండపంలో ఈ ఏడాది 69 అడుగుల ఎత్తున్న బడా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేసే శోభాయాత్ర ఘనంగా సాగుతోంది. గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆగస్టు 27న ప్రారంభమైన నేపథ్యంలో, 11 రోజుల పాటు జరిగిన పూజల అనంతరం సెప్టెంబర్ 6న నిమజ్జనం జరుగుతోంది. ఈ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటున్నారు, భక్తి భావంతో 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు.ఖైరతాబాద్ బడా గణేష్ మండపం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర... ఓల్డ్ పీఎస్ సైఫాబాద్, ఇక్బాల్ మినార్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, అంబేద్కర్ విగ్రహం మీదుగా ట్యాంక్‌బండ్ వరకు సాగుతుంది. అక్కడి నుంచి నెక్లెస్ రోడ్, పీవీ మార్గ్ మీదుగా హుస్సేన్ సాగర్ సరస్సులో విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. భారీ క్రేన్లు, ట్రాలీల సాయంతో విగ్రహాన్ని తరలిస్తున్నారు. ఈ ఏడాది గణేష్ విగ్రహం 'శ్రీ విశ్వశాంతి మహా శక్తి గణపతి'గా రూపుదిద్దుకున్నది.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ , పోలీసు శాఖలు ఈ ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేశాయి. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లు, క్యూఆర్ కోడ్ స్టిక్కర్లు, జాయింట్ కంట్రోల్ సెంటర్లతో భద్రతా చర్యలు చేపట్టారు. భారీగా పోలీసు బలగాలను మోహరించారు. వర్షాల కారణంగా విద్యుత్ భద్రత, బారికేడింగ్, వాలంటీర్ల నియామకం వంటి జాగ్రత్తలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నారు.హైదరాబాద్‌లో మొదలైన ఖైరతాబాద్ వినాయకుడు శోభాయాత్ర... కన్నుల పండుగగా సాగుతున్న గణనాధుడు ఊరేగింపు... మహా అద్భుతం శోభాయాత్రకు సంబంధించి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉన్నాయి. హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఇటీవల ఖైరతాబాద్ గణేష్ మండపాన్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ వంటి ప్రాంతాల్లో క్రేన్లు, బారికేడ్లు సిద్ధం చేశారు.

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు ఈ శోభాయాత్రను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసులు సూచనలు జారీ చేశారు.ఖైరతాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర దేశవ్యాప్తంగా ఫేమస్. 71 ఏళ్ల చరిత్ర కలిగిన ఖైరతాబాద్ వినాయకుడ్ని లక్షల మంది భక్తులు బడా గణపతిని దర్శించుకున్నారు. బడా గణేశుడిని నిమజ్జనం కోసం విజయవాడ నుండి భారీ టస్కర్ ను తీసుకు వచ్చారు.

బడా గణేషుడి నిమజ్జన శోభాయాత్ర కోసం నగరవాసులతో పాటుగా.. రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు పాల్గొంటున్నారు.

అన్ని చోట్లా లడ్డూల వేలం వేయడం సంప్రదాయం. అయితే ఖైరతాబాద్ గణేషుడి లడ్డూను మాత్రం నిర్వాహకులు వేలం వేయరు. నిమజ్జనానికి తరలించే ముందే.. భక్తులకు పంపిణీ చేశారు.

## 35 లక్షలు పలికిన బాలాపూర్ లడ్డూ

హైదరాబాద్, సెప్టెంబర్ 6, బాలాపూర్ గణేష్ లడ్డూను రూ. 35 లక్షలకు లింగాల దశరథ్ గౌడ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి దక్కించుకున్నారు. 2024లో రూ. 30.01 లక్షలకు కొలన్ రామిరెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఐదు లక్షలు ఎక్కువగా వేలం నమోదు అయింది. కర్మాన్ ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ సారి వేలంతో ఆయనతోపాటు మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), అర్బన్ గ్రూప్ సామ ప్రణీత్ రెడ్డి (ఎల్బీ నగర్) , కంచర్ల శివారెడ్డి (కర్మాన్‌ఘాట్) , సామ రాంరెడ్డి (దయా, కొత్తగూడెం, కందుకూరు) , పీఎస్కే గ్రూప్ (హైదరాబాద్) , జిట్టా పద్మా సురేందర్ రెడ్డి (చంపాపేట్) కూడా వేలంలో పాల్గొన్నారు. అయితే వీరందరూ..35 లక్షలకు రాగానే ఆగిపోయారు. లింగాల దశరథ్ గౌడ్ విజేతగా నిలిచారు. ఇతర చోట్ల లడ్డూలు దక్కించుకున్న వారు తర్వాత ఏడాది.. వినాయక చవితి నాటికి చెల్లిస్తారు. కానీ బాలాపూర్ లడ్డూ దక్కించుకున్నవారు అప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి. దశరథ్ గౌడ్ బాలాపూర్ ఉత్సవ కమిటీ అప్పటికప్పుడు డబ్బులు చెల్లించారు. గణేష్ లడ్డూ వేలం 1994లో మొదలైంది. అప్పటి నుంచి ఇది హైదరాబాద్‌లోని గణేష్ ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంప్రదాయంగా మారింది. తొలి వేలంలో లడ్డూ కేవలం రూ. 450కి వేలం వేయగా అది అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది రూ.35 లక్షలకు చేరింది. ఈ లడ్డూ సంపద, శ్రేయస్సు, వ్యాపార విజయాన్ని తెచ్చిపెడుతుందని భక్తులు, వ్యాపారవేత్తలు నమ్ముతారు. ఈ నమ్మకం కారణంగా వేలంలో పోటీ ఏటా పెరుగుతోంది.వేలం ముగిసిన వెంటనే .. బాలాపూర్ గణేష్ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు శోభాయాత్ర ప్రారంభించారు. బాలాపూర్ లడ్డూ వేలం కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు, ఇది సామాజిక, రాజకీయ ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. వేలంలో పాల్గొనే బిడ్డర్లు తమ సామాజిక హోదాను, వ్యాపార శక్తిని చాటుకునే అవకాశంగా దీనిని భావిస్తారు. ఈ సంప్రదాయం హైదరాబాద్‌లో గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గతంలో బాలాపూర్ లడ్డూనే అధిక ధరకు పాడుకునేవారు. తర్వాత వివిధ ప్రాంతాల్లో లడ్డూ వేలం అనేది ఓ సంప్రదాయంగా మారింది. దాదాపుగా అన్ని గణేష్ మండపాల్లో ఇప్పుడు లడ్డూ వేలం వేస్తున్నారు. కొన్ని ధనవంతులు ఉండే కమ్యూనిటీల్లో లడ్డూ వేలం సరికొత్త రికార్డులుసృష్టిస్తోంది. రిచ్ మండ్ విల్లాస్ లో లడ్డూను ఓ వ్యాపారి రెండు కోట్లకుపైగా మొత్తానికి దక్కించుకున్నారు. అలాగే మైహోం భూజా అపార్టుమెంట్ కాంప్లెక్స్ లో రూ. 51 లక్షలకు దక్కించుకున్నారు. ఈ ట్రెండ్ అన్ని చోట్లా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గణేష్ లడ్డూలు తమకు సిరి సంపదలు తెస్తాయని భక్తులు గట్టి నమ్మకంతో ఉన్నారు.

## కామన్ మ్యాన్ లా సీఎం




హైదరాబాద్, సెప్టెంబర్ 6, హైదరాబాద్ నగరంలో గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. దారులన్నీ గణపయ్య విగ్రహాలతో హుస్సేన్ సాగర్ వైపు పయనమయ్యాయి. భక్తులు ఆటపాటలతో శోభాయాత్రాలో పాల్గొంటున్నారు. గణేష్ నిమజ్జనం వేళ నగరమంతా సందడి వాతావరణం నెలకొంది. అయితే.. ట్యాంక్ బండ్ దగ్గర గణేష్ నిమజ్జనాన్ని సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా పర్యవేక్షించారు. ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. క్రేన్-4 దగ్గర నిమజ్జనాలను సీఎం పరిశీలించారు. జామర్ వాహనం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. 3 వాహనాలతోనే ట్యాంక్‌బండ్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. ప్రజలకు అభివాదం చేస్తూ గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు.

# ప్రజాబలం

## 07 సెప్టెంబర్ 2025 ఆదివారం


## అసలు సిసలైన ప్రజాస్వామిక వాది రావి

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన మొట్టమొదటి లోక్‌సభ (1951-52) ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ అగ్రనేత జవహర్‌లాల్ నెహ్రూను మించిన మెజార్టీతో గెలుపొందిన వ్యక్తి ఒక తెలుగు వారు అనే విషయం చాలా మందికి తెలియదు. అంతేకాదు, దేశంలోనే ఆ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు పొందిన లోక్‌సభ అభ్యర్థిగా కూడా రికార్డు సృష్టించింది ఆ తెలుగు వ్యక్తే. ఆయనే తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ప్రసిద్ధులైన రావినారాయణ రెడ్డి. హైదరాబాద్ రాష్ట్రంలోని నల్గొండ నియోజకవర్గం నుంచి పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పార్టీ తరఫున నారాయణ రెడ్డి పోటీ చేసి ఆ ఘనతను సాధించారు. నాడు హైదరాబాద్ రాష్ట్రంలో 17 ఏకసభ్య నియోజక వర్గాలు, నాలుగు ద్విసభ్య నియోజక వర్గాలు ఉండేవి. ద్విసభ్య నియోజక వర్గాలకు ఇద్దరు చొప్పున సభ్యులు ప్రాతినిధ్యం వహించే పద్ధతి ఉండేది. నల్గొండ కూడా అప్పుడు ద్విసభ్య నియోజవర్గం గానే ఉండేది. అక్కడ రావినారాయణ రెడ్డితో పాటు పోటీ చేసిన, సుకం అచ్చాలు విజయం సాధించగా, ఇద్దరూ పీడీఎఫ్ అభ్యర్థులే కావడం విశేషం. 1952 మార్చి 27 పోలింగ్ జరగగా... రావి నారాయణ రెడ్డికి 3,09,162 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి పీ.భాస్కర్ రావు పై 2,22,280 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ కమ్‌జౌన్‌పూర్ (పశ్చిమ) ద్విసభ్య నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జవహర్ లాల్ నెహ్రూకు 2,33,571 ఓట్లు రావడం జరిగింది. తొలి లోక్‌సభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక ఓట్లు పొందిన ఎంపీతో పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని ఆ సందర్భంలో నిర్ణయించారు. నెహ్రూజీ కన్నా అధిక ఓట్లు సాధించిన రావి నారాయణరెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని పార్లమెంట్ భవనం ప్రారంభమైంది. ఇది తెలుగు వారికి గర్వకారణమై మరచి పోలేని సంఘటనగా మిగిలి పోయింది. ఆ ఎన్నికలలో భువన గిరి శాసనసభ స్థానం నుంచి కూడా నారాయణ రెడ్డి పోటీ చేసి విజయం సాధించడం మరో విశేషం. అయితే రావి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఎంపీగా కొనసాగారు. రావి నారాయణరెడ్డి, (జూన్ 5, 1908 - సెప్టెంబర్ 7, 1991) కమ్యూనిస్టు నాయకులు, తెలంగాణ పోరాటంలో ముఖ్యులు. ఆయన సంఘ సంస్కర్త. ఆంధ్ర మహాసభ ప్రారంభించిన సాంస్కృతికోద్యమాన్ని క్రమంగా వామపక్ష సాయుధ పోరాటంగా పరివర్తన చేసిన గొప్ప నాయకులు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఆద్యునిగా కూడా ఆయనను పేర్కొంటారు. రావి... యాదాద్రి - భువనగిరి జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో 1908, జూన్ 5న భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. రెడ్డి హాస్టల్ విద్యార్థిగా ఉండగానే అప్పటి నిజాం కళాశాల విద్యార్థి అయిన బద్దం ఎల్లారెడ్డితో కలసి 1930 సంవత్సరంలో దేశవ్యాప్తంగా జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో కాకినాడ వెళ్లి పాల్గొన్నారు. 1931లో హరిజన సేవాసంఘాన్ని నెలకొల్పి దాని ప్రధాన కార్యదర్శి హోదాలో హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలలు ప్రారంభించారు రెండు వసతి గృహాలను నిర్వహించారు. 1930లో బ్రిటిష్ మహాత్మా గాంధీ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్ లోని హస్మద్ గంజ్‌లో బహిరంగ సభలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యల్ని తీవ్రంగా ఖండిస్తూ మాట్లాడారు. 1931లో దేవర కొండలో జరిగిన రెండవ ఆంధ్ర మహాసభలకు తన తోటి విద్యార్థులను పోగుచేసి హైదరాబాద్ నుంచి పాదయాత్రగా వెళ్ళారు. నిజామాంధ్ర మహాసభ లోని భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆర్యసమాజ్, హిందూ మహాసభలతో కలిసి పనిచేసిన కమ్యూనిస్టుగా ఆయన ఆచరణ విశిష్టమైనది. సిద్ధాంత పరంగా విభేదించే శక్తులతో ఐక్య సంఘటన ఏర్పరచి ఏకతాటిపై ఉద్యమాన్ని ఎలా నిర్మించవచ్చో తన ఆచరణ ద్వారా నిరూపించిన ప్రజాస్వామిక వాది రావి. 1938లో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌ను స్థాపించిన వారిలో రావి ముఖ్యులు. నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై విధించిన నిషేధం ఎత్తేయాలని అక్టోబరు 24న తొలిబ్యాచ్ సభ్యులుగా సత్యాగ్రహం చేశారు. ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన ప్రజా పోరాటానికి మార్గ నిర్దేశం చేసిన జననేత ఆయన. తెలంగాణ విమోచన తరువాత ఆయన సిపిఐ లో చాలాకాలం పనిచేశారు. రావి నారాయణరెడ్డి విశాలాంధ్ర కోసం చేసిన శ్రమ అనిర్వచనీయం. నిజాం ప్రభుత్వం మీద ఆయన చేసిన సాయుధ పోరాటం చిరస్మరణీయం. 1946-48 కాలంలో హైదరాబాదు సంస్థానంలో నిజాం పోలీసుల దాష్టీకాన్ని, మత దురహంకారులైన రజాకార్ల ఆగడాలనూ అరికట్టడ్డడానికి అజ్ఞాతంగా ఎన్నో గెరిల్లా దళాలను ఏర్పాటు చేసారు. 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరులో జరిగిన 8వ నిజామాంధ్ర మహాసభకు, 1944లో భువనగిరిలో జరిగిన మహాసభకు ఆయనే అధ్యక్షత వహించారు. వితంతు వివాహాలు, అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఆంధ్ర మహాసభను క్రియాశీల రాజకీయ సంస్థగా మలిచారు. భువనగిరి సమావేశాల్లోనే ఆంధ్ర మహాసభ అతివాద, మితవాద శిబిరాలుగా చీలి పోయింది. మహాత్మాగాంధీ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు తన భార్య సీతాదేవితో వెళ్ళి కలిసి తన భార్య ఒంటిపై ఉన్న నగలన్నింటినీ తీసి గాంధీ చేతిలో పెట్టి, హరిజన సేవక సంఘానికి ఇవ్వమని గాంధీజీని అభ్యర్థించిన దేశభక్తులు రావి. దేశ స్వాతంత్ర్యానికి ముందు సాగిన సాయుధ పోరాటాన్ని వ్యూహాత్మకంగా సమర్థించిన రావి, 1947 తరువాతి కాలంలో పోరాటాన్ని కొనసాగించాలనే 'మెజారిటీ' నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తాను ఎన్నటికీ వీరతెలంగాణ వాదిగానే ఉంటానని చాటి చెప్పారు. గాంధేయవాది అయిన రావి తనకు సంక్రమించిన భూమిలో 20 ఎకరాలను మాత్రమే ఉంచుకుని 500 ఎకరాలను రైతు కూలీలకు పంచిపెట్టారు. తాను మరణిస్తే తన భార్య వైధవ్య ప్రతీకలను ఆమోదించ రాదని, కట్టూబొట్టులతో సలక్షణంగా ఉండాలని, ఆమె తన అభీష్టానుసారం జీవించవచ్చునీ, అలాగే తన అస్థికలను గంగా నదిలో కలప వద్దని, పొలంలో చల్లితే చాలనీ వీలునామా రాసిన సామాజిక సంస్కర్త రావి, 1991, సెప్టెంబర్ 7 న తుదిశ్వాస విడిచారు.

## కాళేశ్వరం విచారణలో తొలి అడుగు

## హైదరాబాద్‌కు సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్..!!



హైదరాబాద్ కాళేశ్వరం అవినీతి అంశంపై మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ మేరకు సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ కు వచ్చారు.కోఠిలోని సీబీఐ బ్రాంచ్ ఆఫీసులో అధికారులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదికపై విచారణ నేపథ్యంలో ఆయన ఆకస్మికంగా హైదరాబాద్‌కు ప్రధాన్యతను సంతరించుకుంది. కాగా, కాళేశ్వరంపై కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిన విషయం విదితమే. ఎన్డి ఎస్ఏ, రిపోర్ట్ ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ ఇచ్చిన కాళేశ్వరం నివేదికపై సీబీఐ ఎంక్వైరీ చేయాలని విజ్ఞప్తి చేసింది. కాళేశ్వరం కార్పొరేషన్, అంతరాష్ట్ర అంశాలపై విచారించాలని ప్రతిపాదనలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంపై విచారించాలని లేఖలో ప్రస్తావించారు. అదేవిధంగా కాళేశ్వరంలో భారీగా అవకతవకలు జరిగాయని, ప్రాజెక్టుల డిజైన్, క్వాలిటీ, లోపాల వల్లే నిర్మాణ వైఫల్యమని ఎన్ డి ఎస్ఏ, రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ప్రజాప్రతినిధుతో పాటు ప్రాజెక్టులలో భాగస్వాములైన కాంట్రాక్టర్లు, అధికారులు, ప్రైవేట్ కంపెనీలపై విచారణ జరపాలని సీబీఐకి రాసిన లేఖలో తెలంగాణ సర్కార్ కోరింది.

ఎవరీ ప్రవీణ్ సూద్?

ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన కర్ణాటక డైరెక్టర్ జనరల్, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్. . ప్రవీణ్ సూద్ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సిబిఐ, కు కొత్త డైరెక్టర్‌గా నియమితులై 25 మే 2023న బాధ్యతలు స్వీకరించారు. మరో రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు. సుబోధ్ జైస్వాల్ తర్వాత దేశంలో అత్యంత సీనియర్ ఐపీఎస్ అధికారి ప్రవీణ్ సూద్ కావడం విశేషం.ఫస్ట్ అటెంప్ట్‌లోనే సివిల్స్ సాధించి..ప్రవీణ్ సూద్ 1964లో హిమాచల్ ప్రదేశ్‌లో జన్మించారు. ఆయన తండ్రి, దివంగత ఓం ప్రకాష్ సూద్ ఢిల్లీలో ఓ ప్రభుత్వ గుమాస్తా పనిచేసేవారు. ఆయన తల్లి దివంగత కమలేష్ సూద్, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. ప్రవీణ్ పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఐఐటీ జేఈఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. అనంతరం ఐఐటీ ఢిల్లీలో సీటు సంపాదించి అక్కడే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ప్రవీణ్ సూద్ యూపీఎస్సీ సివిల్స్, పరీక్షలో ర్యాంక్ సాధించారు. 1989లో మైసూరులో తొలి పోస్టింగ్ పొందారు. అక్కడ ఆయన వినూత్నమైన, నిజాయితీ గల పోలీసు అధికారిగా పేరు పొందాడు.వివిధ హోదాల్లో:ప్రవీణ్ సూద్ 1999లో మారిషస్ ప్రభుత్వానికి పోలీసు సలహాదారుగా మూడేళ్లు అక్కడే విధులు నిర్వర్తించారు. ఆ తరువాత మైసూర్ పోలీస్ కమిషనర్ 2004 నుంచి 2007 వరకు పనిచేశారు. 2008, 2011లో బెంగళూరు కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా, అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కంప్యూటర్ వింగ్‌కు అధిపతిగా ఉన్నారు. అదేవిధంగా 2013 నుండి 2014 వరకు కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. అనంతరం కర్ణాటక హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా, ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేసిన అనుభవం ప్రవీణ్ సూద్ సొంతం.

## తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి ...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నవంబర్ నాటికి ఒకవైపు ధంసలాపురం ఆర్.ఓ.బి. పూర్తి**

**ధంసలాపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేసిన మంత్రి తుమ్మల**





ఖమ్మం, సెప్టెంబర్ - 6: ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి భవిష్యత్తులో తెలంగాణ, దక్షిణ భారత దేశానికి గేమ్ చేంజర్ గా మారబోతున్నదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, శనివారం ధంసలాపురం వద్ద ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను తనిఖీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే ఆర్ఓబి, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పరిశీలించారు. మంత్రి, అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అన్నారు. 160 కిలోమీటర్ల జాతీయ రహదారి పూర్తి కావడం వల్ల గంటన్నర సమయంలో రాజమండ్రి వెళ్ళవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ఇక్కడి వారికి ఈ రోడ్డు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. ఉత్తర దక్షిణ భారతదేశాన్ని కలిపే రహదారిగా తయారవుతుందని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి డిజైన్స్ ఆలస్యం కావడం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. ధంసలాపురం ఆరోఓబి నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆర్.ఓ.బి. నిర్మాణానికి సంబంధించి హై టెన్షన్ విద్యుత్ లైన్స్ తరలింపు, భూసేకరణ వంటి అన్ని పనులు పూర్తి చేశామని, నవంబర్ నాటికి ఒకవైపు రైల్వే బ్రిడ్జి పూర్తి చేసుకుంటే సత్తుపల్లి జంగారెడ్డిగూడెం వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కొత్త సంవత్సరంలో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి పూర్తిస్థాయిలో ఉపయోగంలోకి రావాలని అన్నారు. రైల్వే శాఖను సమన్వయం చేసుకుంటూ ఆర్ఓబీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రైల్వే, కెనాల్, మున్నేరు పై రహదారి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నుంచి సత్తుపల్లి వరకు జాతీయ రహదారికి సర్వీస్ రోడ్లు వేస్తే రైతాంగానికి ఉపయోగ పడుతుందని, దీనికి కావలసిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా వ్యవసాయ ప్రాంతం అధికంగా ఉందని, నాగార్జున్ సాగర్ కాల్వ క్రింద ఆయకట్టు ఉన్నందున 365 రోజుల పాటు హార్వెస్టర్ రాకపోకలు ఉంటాయని, రహదారి వాహనాలకు ఆటంకం కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. వర్షాలు తగ్గిన నేపథ్యంలో మున్నేరు బ్రిడ్జ్ తో పాటు ధంసలాపురం ఎగ్జిట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. 3500 కోట్లతో ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి నిర్మిస్తున్నామని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి చిన్న, చిన్న సమస్యలు ఉంటే కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, నేషనల్ హైవే పిడి దివ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు స్వార్థం ఉంది నేను రెండోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నా! రేవంత్ రెడ్డి

హైదరాబాద్ గురుపూజోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివిద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శ.విద్యాశాఖలో సంస్కరణలు తీసుకు రావాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యనాకు స్వార్థం ఉంది. ఉపాధ్యాయులు బాగా పనిచేస్తే నేను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నాను. అలాగని నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటాను..మళ్లీ ముఖ్యమంత్రిగా చేయండి అని నేను అడగడం లేదు. మీతో పాటే నేను కూడా కష్టపడతాను, అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం మూతపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. గురుపూజోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని అన్నారు.విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్యను అందిస్తామని అందరం ప్రతిజ్ఞ చేద్దామని అన్నారు. ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించి అక్కడి విద్యా విధానాన్ని అధ్యయనం చేసేలా ప్రోత్సహిద్దామని ఆయన అన్నారు.ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణమని వ్యాఖ్యానించారు. నేను కూడా విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు ఎక్కడకు రమ్మంటే అక్కడకు వస్తానని హామీ ఇచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని ముఖ్యమంత్రి అన్నారు. చాలాచోట్ల కేజీ టు పీజీ ఉచిత విద్య అందడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు.ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే అన్నారు. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో గురుపూజోత్సవం జరిగిందా? అందులో ముఖ్యమంత్రి పాల్గొన్నారా? అని ప్రశ్నించారు.తెలంగాణ పునర్నిర్మాణంలో ఉపాధ్యాయుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని సూచించారు. ప్రైవేటు స్కూళ్ల టీచర్ల కంటే ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విద్యాశాఖను తీసుకోవద్దని, ఆ శాఖ వివాదాస్పదం అని తనకు సూచించినా, తానే స్వయంగా ఆ శాఖను తన వద్ద ఉంచుకున్నట్లు చెప్పారు.

# చైనా-ఇండియా బంధం బలపడేనా?

ప్రపంచ రాజకీయ వాతావరణం వేగంగా మారిపోతున్న తరుణంలో, ఆసియాలోని రెండు అతిపెద్ద దేశాలైన భారతదేశం, చైనాల మధ్య సంబంధాలు కొత్త మలుపు తిరిగాయి. భారతీయ ఉత్పత్తులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 50% టారిఫ్‌ల భారం మోపిన వేళ..

ఎస్‌సీఓ వేదికగా భారత్, చైనా మైత్రీబంధం బలపడటం వేగంగా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలకు దర్పణం పట్టింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మోడీ చైనాలో పర్యటించడం విశేషం. గల్వాన్ ఘటన తర్వాత ఉద్రిక్తతకు నిలయంగా మారిన సరిహద్దు సమస్యను పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వంతో పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ముందుకొచ్చాయి. షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు సన్నాహక భేటీలో భాగంగా భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత్-చైనా సంబంధాల్లో పరస్పర మైత్రి బంధం బలపడడం ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి కోసం ఆసియా దేశాలు వెతుకుతున్న దారిని ప్రతిబింబిస్తుంది. భారతీయులకు టూరిస్ట్ వీసాలు జారీ చేయడానికి చైనా ముందుకు రావడం, నేరుగా విమాన సర్వీసులను పునరుద్ధరించే ప్రక్రియ మొదలవడం వంటి నిర్ణయాలు పటిష్ట ద్వైపాక్షిక సంబంధాలకు దోహద పడతాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు సంకీర్ణ ప్రపంచ రాజకీయాల నడుమ భారత్-చైనా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలపరుస్తున్నాయి. ఈ భేటీలో ఒక ముఖ్యమైన అంశం మూడో దేశ జోక్యాన్ని అనుమతించకుండా, పరస్పర వ్యూహాత్మక సార్వభౌమత్వాన్ని గౌరవించుకోవాలని ఇరుదేశాల మధ్య అంగీకారం ఏర్పడింది. ఇది భారతదేశం, చైనా రెండూ తమ స్వతంత్రతను కాపాడుకుంటూనే, పరస్పర ప్రయోజనాల కోసం కలిసి పని చేయాలన్న దృఢ సంకల్పానికి సంకేతం. అలాగే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన మరో అంశం, చైనా కంపెనీలకు భారత్‌లో అవకాశాలు కల్పించడం ద్వారా విద్యుత్ వాహన రంగాన్ని వేగంగా అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టడం. భారతదేశంలో పెరుగుతున్న ఇ-వాహన అవసరాన్ని తీర్చడంలో ఈ సహకారం కీలక పాత్ర పోషించగలదు. ఇరుదేశాల మధ్య పునర్నిర్మిత మైత్రి వాతావరణం, భారత్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓ వంటి అంతర్జాతీయ వేదికలపై మరింత బలమైన నాయకత్వాన్ని అందించే అవకాశాన్ని తెలియజేస్తుంది. చైనా నుండి వస్తున్న మద్దతు, భారతదేశం విశ్వవ్యాప్తంగా ప్రభావాన్ని పెంచే అవకాశాలను ప్రసారం చేస్తోంది. పంచశీల సూత్రాల ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించగలిగితే ప్రాంతీయ స్థిరత్వానికి దోహదం చేస్తాయి. ఈ భేటీ ద్వారా భారత్-చైనా నాయకులు ప్రపంచానికి పంపిన సందేశం స్పష్టమైనది. ఘర్షణల కన్నా మైత్రి మేలని, వ్యత్యాసాల కన్నా సహకారం ప్రధానమని, అనుమానాల కన్నా విశ్వాసం మిన్న అని, శతాబ్దానికి ఒక్కసారి వచ్చే ఈ తరహా అంతర్జాతీయ మలుపులో, ఆసియా దేశాల మధ్య సుస్థిరత, శాంతి, వ్యాపార ప్రయోజనాలు ప్రాధాన్యత పొందాలని కోరుకుంటే, ఇటువంటి నిర్ణయాలు ఒక నూతన దిశను సూచిస్తాయి. భారత్-చైనా మైత్రి బంధం ఇప్పటివరకు అనేక అడ్డంకులు ఎదుర్కొంది. అయితే, ఇప్పుడు ఆ బంధాన్ని భవిష్యత్ తరాల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని మలచాల్సిన సమయం వచ్చింది. రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల అవసరాలకు పూరకంగా వ్యవహరించగలిగితే, భారత్-చైనా బంధం కేవలం ద్వైపాక్షికంగా కాక, ప్రపంచ శాంతికి మార్గదర్శకంగా నిలవగలదు.

## మోడీతో లోకేశ్ భేటీలు..కథ అదేనా

విజయవాడ, సెప్టెంబర్ 6, ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏదావిధి తిరిగేసరికి అదే లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్టు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబు తో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులను కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోడీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్, గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక...

కడప, సెప్టెంబర్ 6, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు. అంటే కనీసం పందొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉండాల్సి ఉంటుంది. అయితే గత ఎన్నికల్లో పదకొండు మంది ఎమ్మెల్యేలు మాత్రమే వైసీపీ నుంచి గెలవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని కూటమి పార్టీ లు చెబుతుంది. అయితే తమకు ప్రతిపక్ష హోదా దక్కితేనే ప్రజాసమస్యలపై చర్చించడానికి అవసరమైన సమయం దక్కుతుందని వైసీపీ వాదిస్తుంది. తమ గొంతు వినిపించని సభలో తాము ఎందుకు రావాలంటూ వైసీపీ ప్రశ్నిస్తుంది. అయితే ఈసారి ఖచ్చితంగా జగన్ తో పాటు ఎమ్మెల్యేలందరూ హాజరు కావాల్సి ఉంది. లేకపోతే రాష్ట్రంలో మరో ఉప ఎన్నిక వచ్చే అవకాశముంది. టీడీపీలో హాట్ టాపిక్ అరవై రోజులు వరసగా... ఒక సభ్యుడు వరసగా అరవై సమావేశ దినాలు గైర్హాజరయితే ఆ సభ్యుడు తన ఎమ్మెల్యే పదవి కోల్పోయే అవకాశముంది. ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేను అనర్హుడిగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ అధికారం రాజ్యాంగంలో శాసనసభకు ఉంది. అయితే జగన్ మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు ఖచ్చితంగా హాజరు కావాల్సి ఉంటుంది. లేకపోతే పులివెందులకు ఉప ఎన్నికలు రావడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా జగన్ శాసనసభ సమావేశాలకు హాజరవుతారా? లేక ఉప ఎన్నికల్లో తేల్చుకుందామని జగన్ గైర్హాజరవుతారా? అన్నది చూడాల్సి ఉంది. జగన్ పంతానికి పోతే పదవికే ప్రమాదం సంభవిస్తుంది. రాజీ పడితే సభలో ఏం జరుగుతుందన్నది ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాసనసభకు హాజరైతే మాత్రం సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశముంది.

## పదే పదే చెబుతున్నా..మార్పు ఎక్కడ...

విజయవాడ, సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వంపై వచ్చే విమర్శలకునేతలు స్పందించడం లేదు. నిజంగా టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, అధికార పార్టీ ప్రతినిధులు యాక్టివ్ గా లేకపోవడానికి కారణాలేంటి? అన్నదానిపై పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏదైనా కాలమే అయింది. అయినా సరే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను చాలా వరకూ చంద్రబాబు గ్రౌండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీన ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్నారు. లబ్దిదారుల ఇళ్లకు వెళుతున్నారు.

అదే సమయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కూడా చంద్రబాబు సమావేశమవుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పాటు, అనేక అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను పదే పదే ప్రస్తావిస్తున్నప్పటికీ నేతలకు మాత్రం చీమకుట్టినట్లయినా లేదన్న టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. కేవలం ఒకరిద్దరు మంత్రులు, కొందరు నాయకులు మాత్రమే వైసీపీ విమర్శలకు రియాక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న విమర్శలపై కూడా నేతలు స్పందించడం లేదు. ఉదాహరణకు ఇటీవల చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించారు. కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీటిని విడుదల చేశారు. అయితే వైసీపీ సోషల్ మీడియాలో ఇది సినిమా సెట్టింగ్ అని, చంద్రబాబు వెళ్లి పోయిన తర్వాత నీరు మాయమయిందన్న పోస్టింగ్ లు పెద్దయెత్తున కనిపించాయి. బోయపాటి శ్రీను ఫొటోతో రూపొందించిన పోస్టింగ్ లు వైరల్ అయ్యాయి. అయినా చిత్తూరు జిల్లా నేతలు ఎవరూ దీనిపై ఖండించలేదు. అదే సమయంలో యూరియా కొరతపై ఈ నెల 9వ తేదీన వైసీపీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమానికి దిగుతుంది. కానీ టీడీపీ నుంచి ఎవరూ పెద్దగా స్పందించలేదు. అంతెందుకు ఆ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు రెండు రోజుల క్రితమే దీనిపై స్పందించారు. మిగిలిన మంత్రులు కూడా యూరియా కొరత లేదని చెప్పే ప్రయత్నం చేయలేదు. దీంతో పాటు సూపర్ సిక్స్ హామీలపై కూడా వైసీపీ విమర్శలు చేస్తున్నా అందుకు ధీటుగా నేతలు స్పందించడం లేదు. చంద్రబాబు నాయుడు పదే పదే హెచ్చరిస్తున్నా ఫలితం లేకుండా పోయింది. మంత్రులు, అధికార ప్రతినిధులు, నేతల్లో నిరాసక్తతకు గల కారణాలేంటన్నది అంతుచిక్కకుండా ఉండటున్నారు టీడీపీ అభిమానులు. ఇప్పటికైనా చంద్రబాబు హెచ్చరికలు పనిచేస్తాయా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## 18 నుంచి అసెంబ్లీ

విజయవాడ, సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరవుతారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు, ముగింపు రోజున గవర్నర్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్‌ఆర్‌సీపీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం కనిపించడం లేదు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోతే తాము వచ్చేది లేదని ఇప్పటికే తేల్చేశారు. అయితే వరుసగా అరవై రోజుల పాటు సభకు రాకపోతే అనర్హత వేటు వేసే అధికారం సభకు ఉంది. ఈ దిశగా చర్యల గురించి ఆలోచిస్తామని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పారు. అందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు హాట్ టాపిక్ గా మారనున్నాయి.

గత సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి జగన్ సహా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే వారు గవర్నర్ ప్రసంగ పాఠాలు చించి వేస్తూ.. నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు.

అధికారికంగా తాము సభకు హాజరవలేదని..అందుకే అనర్హత వేటు పడదని వారు భావించారు. అది గవర్నర్ ప్రసంగం అనేది బిజినెస్ డే కాదని.. అది లెక్కలోకి రాదని తర్వాత అసెంబ్లీ వర్గాలు చెప్పాయి. అందుకే వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై ఉత్కంఠ ఏర్పడింది.

## ఓటింగ్ ద్వారా ఐకాన్ ఎంపిక...

విజయవాడ, సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతిని విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారితో అనుసంధానించేందుకు కృష్ణా నదిపై ఓ ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మించాలని ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమరావతికి ప్రత్యేక గుర్తింపు కలిగించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇప్పటికే నాలుగు ప్రత్యేక డిజైన్లు ఎంపిక చేసి, వాటిలో ఒకదానిని ఎంపిక చేసేందుకు ప్రజల ఓటింగ్‌కు అవకాశం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ కేబుల్ బ్రిడ్జి డిజైన్లు ఆధునిక ఇంజినీరింగ్ శైలితో పాటు కూచిపూడి కళను మిళితం చేసింది. ఎంపిక చేసిన నాలుగు నమూనాల్లో 3 కూచిపూడి నృత్య శైలిని ప్రతిబింబిస్తే, ఒక డిజైన్ అమరావతిని సూచించేలా ఆంగ్ల అక్షరం 'ఎ' ఆకారంలో ఉంది. ఇవన్నీ అమరావతికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడానికే రూపొందించినట్టు అధికారులు చెబుతున్నారు. అయితే ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి డిజైన్లను డిసైడ్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం ఏపీ ప్రజలకే కల్పించింది

కేబుల్ బ్రిడ్జి

ఆప్షన్ 1 కూచిపూడి నృత్యంలో, హస్త ముద్రలా ఉండే, రేడియేటింగ్ కేబుల్ బ్రిడ్జి. ఇంజనీరింగ్ ను, కళను కలగలిపి నిర్మించే బలమైన ఐకానిక్ వంతెన (కూచిపూడి హస్త ముద్రను ఎంపిక చేయండి)

ఆప్షన్ 2 ఎరుపు, తెలుపు రంగుల్లో జంట పైలాన్లుతో మన సంస్కృతికి, అద్భుతానికి చిహ్నంగా. స్వస్తిక హస్త భంగిమలో ఉండే, కూచిపూడి డాన్స్ బ్రిడ్జి (కూచిపూడి స్వస్తిక హస్త భంగిమను ఎంపిక చేయండి)

## చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్...

తిరుపతి, సెప్టెంబర్ 6, లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్స్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కొంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కువగా ఉంటడం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కుమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయటకు వస్తుండడంతో ఎప్పుడు ఏంఎవిరా జరుగుతుందని టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొంది. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం ఆయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పుల్లో ఆయన పాత్ర , ఆన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంతో కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా ఆయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆయన వాంగ్మూలం రికార్డు చేసినట్టు తెలిసింది. అయితే ఆయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పారనేది దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇప్పన్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడీ నెల్లూరుకు ఆ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉండటంటా టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# తగ్గేదెలే అంటున్న కడప రెడ్డమ్మ..

కడప, సెప్టెంబర్ 6, మూడు దశాబ్దాల తర్వాత తొలిసారి కడప గడ్డ మీద టీడీపీ జెండా ఎగిరింది. వైసీపీకి కంచుకోట లాంటి నియోజకవర్గంలో పాగా వేయగలిగినా? ప్రస్తుతం కడప సెగ్మెంట్‌లో పార్టీ పరిస్థితి అయోమయంగా మారిందట. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి సైకిల్ గుర్తు మీద విజయం సాధించారు రెడ్డప్పగారి మాధవి. నాడు ఆమె గెలుపు కోసం కృషి.. నానా తంటాలు పడ్డ డివిజన్ ఇన్చార్జ్‌ల్లో ఎక్కువ మంది ఇప్పుడు ఎమ్మెల్యేకు శత్రువులుగా మారినట్టు చెప్పుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో కష్టించి పని చేసిన తమను కాదని, మాధవి కొత్త వ్యక్తులకు ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారంటూ మండిపడుతున్నారట డివిజన్ నాయకులు. ఎన్నికలకు ముందు కడప నగర అధ్యక్షుడితో పాటు పలు డివిజన్స్‌కు ఇన్చార్జ్‌లను నియమించింది టీడీపీ. కానీ? మాధవి ఎమ్మెల్యే అయ్యాక మొత్తం మేటర్ మారిపోయిందట. గతంలో పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా తనకు అనుకూలమైన వారిని మాత్రమే ఇన్చార్జ్ పోస్టుల్లో నియమించినట్టు చెప్పుకుంటున్నారు. అదే ఇప్పుడు కేడర్‌లో అయోమయానికి ప్రధాన కారణమైందట. మూడు దశాబ్దాల తర్వాత ఇక్కడ పార్టీ జెండా ఎగరేసినా? తమకు మాత్రం ఎటువంటి ప్రయోజనం లేదని ద్వితీయ శ్రేణి నాయకులు ఆవేదన ఉన్నట్టు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న తమను కాదని కొత్తవారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆగ్రహంగా ఉన్నారట. నిన్న మొన్నటి వరకు కుర్చీ గోలతో వివాదాల్లోకి ఎక్కిన కడప ఎమ్మెల్యే? ఇప్పుడు మరో విషయంలో నేను మోనార్క్‌ని అంటున్నట్టు సమాచారం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో?తాను చెప్పిన వ్యక్తులే కడప కార్పొరేటర్లుగా పోటీ చేస్తారని ఆమె బహిరంగంగా అంటున్నారట. ఆ స్టేట్‌మెంట్స్ కారణంగా?టీడీపీలో వర్గ విభేదాలు పెరుగుతున్నాయంటున్నారు. అంతా ఆమె ఇష్టమేనా? పార్టీకంటూ ఒక నిర్ణయం ఉంటుంది కదా.. అంటూ స్థానిక తెలుగుదేశం నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకుని ఉన్న తమను కాదని కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై సీనియర్ నేతలు కూడా పెదవి విరుస్తున్నారు. కడప కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికల నిర్వహణ కోసం ఇక ఎప్పుడైనా? నోటిఫికేషన్ రావచ్చనుకుంటున్న టైంలో? ఎమ్మెల్యే వైఖరి చర్చనీయాంశమైంది. ఎమ్మెల్యే మాధవితో పాటు ఆమె భర్త, పార్టీ జిల్లా అధ్యక్షుడు వాసు నగరంలోని పలు డివిజన్స్‌లో పర్యటన చేస్తూ అప్పుడే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేశారట. వాస్తవానికి మున్సిపల్ పాలక మండలికి ఇంకా ఏడు నెలల గడువుంది. ఆలోపే? రెండు కార్పొరేటర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారంతో? అప్పుడే ఎన్నికల హడావిడి మొదలైంది. అదే సమయంలో మాధవి కూడా తాను చెప్పిన వ్యక్తులే అభ్యర్థులుగా ఉంటారని ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. అలాగైతే?ఇన్నాళ్లు పార్టీని నమ్ముకుని పనిచేసిన తమ పరిస్థితి ఏంటన్నది పలువురు సీనియర్స్ క్వశ్చన్. పార్టీ ఆదేశాలు పాటించకుండా? తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే పై అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని ద్వితీయ శ్రేణి టిడిపి నాయకులు భావిస్తున్నారట. కడప టీడీపీ హడావిడి, వర్గపోరుకు పార్టీ పెద్దలు ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారో చూడాలి

## 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభ

అనంతపురం, సెప్టెంబర్ 6, ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ ఓటు బ్యాంక్ పై ఫోకస్ పెట్టారా? వైసీపీకి బలమైన ప్రాంతంలో చెక్ చెప్పాలని భావిస్తున్నారా? అందులో కొంత సక్సెస్ అయ్యారా? అదే ఊపును కొనసాగించాలనుకుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈనెల 10న అనంతపురం జిల్లాలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. తద్వారా రాయలసీమ జిల్లాలకు బలమైన సంకేతాలు పంపించనున్నారు. గతంలో రాయలసీమ అంటే తెలుగుదేశం పార్టీకి మైనస్ అని చెప్పుకునేవారు. కానీ గడిచిన ఎన్నికల తర్వాత పూర్తి సీన్ మారింది. ఇదే స్ఫూర్తిని 2029 ఎన్నికల వరకు చాటాలని చంద్రబాబు స్ట్రాంగ్ గా నిర్ణయించుకున్నట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో రాయలసీమలోతెలుగుదేశం పార్టీ గెలిచింది కేవలం మూడు స్థానాల్లో మాత్రమే. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలకృష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. అటు తరువాత ప్రతి ఎన్నికలోను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తూ వచ్చింది. అయితే 2019 నుంచి 2024 మధ్య రాయలసీమ ప్రజల్లో ఒక రకమైన అభిప్రాయం ఏర్పడింది. దాని ప్రభావం 2024 ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. స్వల్ప సంఖ్యలో మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఓ ఆరు చోట్ల మాత్రమే రాయలసీమలో ఆ పార్టీ ప్రభావం చూపింది. టిడిపి కూటమి దాదాపు రాయలసీమలో స్వీప్ చేసింది. అప్పటినుంచి చంద్రబాబుతో పాటు నారా లోకేష్ స్పెషల్గా దృష్టిపెట్టారు రాయలసీమపై. ఒకవైపు రాజకీయంగా.. ఇంకోవైపు అభివృద్ధి పరంగా రాయలసీమపై ఫుల్ ఫోకస్ చేశారు తండ్రీ కొడుకులు. దాని సత్ఫలితాలు వస్తుండడంతో ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం ప్రారంభించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కడప నడిబొడ్డులో మహానాడు నిర్వహించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. ఒక విధంగా చెప్పాలంటే పులివెందులతో పాటు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపునకు అదే నాంది అయింది. వైసిపి ఆరోపిస్తున్నట్టు అధికార పార్టీ దుర్వినియోగం చేసినా.. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రాకపోవడం గమనార్హం. ఇదే పట్టు కొనసాగించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అందుకే కృష్ణా జలాలను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామలం చేయాలనుకున్నారు. ఇంకోవైపు పెద్ద ఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కూడా భావిస్తున్నారు. పనిలో పనిగా ఈ నెల 10న అనంతపురంలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను నిర్వహించాలని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ సభను ఉభయగోదావరి జిల్లాలో ఏర్పాటు చేయాలని భావించారు. కానీ రాయలసీమలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలంటే అక్కడే నిర్వహించడం కరెక్ట్ అని ఒక నిర్ణయానికి వచ్చారు.

# కోళ్లకు అంతు చిక్కని వ్యాధి

విజయనగరం, సెప్టెంబర్ 6, అప్పటివరకు ఆ కోళ్లు అటూ ఇటూ తిరుగుతున్నాయి. ఒక్కసారిగా కుప్పకూలిపోతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు.. వారం రోజుల వ్యవధిలో లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. అంతుచిక్కని వ్యాధి తో చనిపోతున్నాయి కోళ్లు. దీంతో పౌల్ట్రీ ఫామ్ వ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. విజయనగరం జిల్లాలో కొత్తవలస మండలం విశాఖకు సరిహద్దు ప్రాంతంగా ఉంది. ఆ ప్రాంతంలో వందలాది కోళ్ల ఫారంలు ఉంటాయి. బ్రాయిలర్ కోళ్ల జోన్ గా కూడా ఉంది. విజయనగరం జిల్లాకు సంబంధించి కొత్తవలస, వేపాడ, లక్కవరపుకోట.. విశాఖ జిల్లాకు సంబంధించి కోటపాడు, దేవరపల్లి మండలాల్లో వందల సంఖ్యలో కోళ్ల ఫారం లు ఉంటాయి. అయితే గత వారం రోజులుగా లక్షల కోళ్ళు మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తోంది.

రామలింగాపురం లోని ఓ కోళ్ల ఫారంలో రెండు రోజుల వ్యవధిలో 38వేల నాటు కోళ్లు చనిపోయాయి. దీంతో ఇది వైరస్ అని తేలిపోయింది. ముందుగా బ్రాయిలర్ కోళ్లు లక్షలాదిగా చనిపోయాయి. ఇప్పుడు ఆ వైరస్ నాటు కోళ్లకు సైతం సోకింది. దీంతో ఫారంలలో కోళ్లు చనిపోవడంతో ఖాళీగా కనిపిస్తున్నాయి. రామలింగా పురానికి చెందిన రాంబాబు ప్రియాంక ఆగ్రో ఫారం పేరుతో 13 రేకుల షెడ్లలో 40 వేల నాటు కోళ్లను పెంచుతున్నాడు. అవన్నీ చనిపోవడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యాడు.

వాస్తవానికి బ్రాయిలర్ కోళ్లతో పోల్చుకుంటే నాటు కోళ్లు వ్యాధులకు తట్టుకుంటాయి. అటువంటి కోళ్లు ఇప్పుడు మృత్యువాత పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది.సాధారణంగా డిసెంబరు, జనవరిలో కోళ్లు చలికి తట్టుకోలేవు. ఆ సమయంలో ఎక్కువగా చనిపోతుంటాయి. లక్ష కోళ్ళు ఉన్న ఫారంలో 20 నుంచి 50 కోళ్లు ప్రతిరోజు చనిపోవడం సర్వసాధారణం. కానీ అంతకుమించి చనిపోతే మాత్రం ఆలోచించదగ్గ విషయం. కోళ్ల ఫారం నిర్వహకులు దాదాపు 20 వరకు వ్యాక్సినేషన్లు చేస్తారు. ఐ డ్రాప్స్ సైతం వేస్తారు. కానీ ఇప్పుడు అంతు చిక్కని వైరస్ తో కోళ్లు చనిపోతుండడంతో సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతోంది. మరోవైపు పశుసంవర్ధక శాఖ అధికారులు స్పందించారు.

చనిపోయిన కోళ్లకు సంబంధించి శాంపిల్స్ ను సేకరించారు. విజయవాడ ల్యాబ్ కు పంపించారు. అక్కడ నుంచి వచ్చిన నివేదికల ప్రకారం చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని.. ఖాళీ చేసిన ఫారాల్లో షెడ్లను శుభ్రం చేయాలంటున్నారు అధికారులు. వ్యాధి సోకిన కోళ్ల వ్యర్థాలను పొలాల్లో ఎరువు కింద కూడా వాడొద్దని సూచిస్తున్నారు.

అయితే ఒకేసారి లక్షల కోళ్లు మృత్యువాత చెందడంతో కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఇక్కడి కోళ్ల ఫారాలు ప్రముఖ కంపెనీల హేచరీలతో ఒప్పందం చేసుకుంటాయి. కోడి పిల్లలతో పాటు దాణాను కూడా అందిస్తాయి. అయితే ప్రస్తుతం కోడి ఉత్పత్తి అవుతున్న తరుణంలో ఈ వైరస్ రావడంతో భారీగా నష్టపోయారు ఫారం యజమానులు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## తటస్థ ఎంపీలపై ఎన్డీఏ గురి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్) ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంతా సిద్ధమైంది. ఈ నెల 9న ఈ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో అధికార ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరపున జస్టిస్ సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. సంఖ్యాబలం పరంగా ఎన్డీఏ అభ్యర్థికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నప్పటికీ, తెలుగు వ్యక్తి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బరిలోకి దింపడం ద్వారా ఇండియా కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతానికి ఎన్డీఏకు గెలుపునకు అవసరమైన సంఖ్యాబలం ఉన్నప్పటికీ, క్రాస్-ఓటింగ్ జరగకుండా, చెల్లని ఓట్లను నిరోధించడానికి ఎన్డీఏ జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రధానంగా ఈ ఎన్నికలో బీజేపీకి సొంతంగా పూర్తి మెజారిటీ లేకపోవడంతో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జేడీయూ, శివసేన, జేడీఎస్, అప్నాదళ్, ఎల్‌జేపీ వంటి పార్టీల మద్దతు తప్పనిసరిగా మారింది.ఓటింగ్ ప్రక్రియపై శిక్షణ: సెప్టెంబర్ 6-8 వరకు ఎన్డీఏ ఎంపీలకు ఓటింగ్ ప్రక్రియపై శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నారు. బ్యాలెట్‌ను సరిగ్గా ఎలా మార్క్ చేయాలి, ఎన్నికల అధికారి ఇచ్చిన పెన్నునే ఎలా ఉపయోగించాలి, బ్యాలెట్‌ను సరిగ్గా మడతపెట్టడం వంటి విషయాలను వారికి వివరిస్తారు. ఎన్డీఏ ఎంపీలందరూ తప్పకుండా ఓటు వేసేలా చూసేందుకు కేంద్ర మంత్రులు, ఎంపీలను రాష్ట్రాల వారీగా నియమించారు. గెలుపునకు అవసరమైన 391 ఓట్ల కంటే ఎక్కువ, అంటే 436 ఓట్లు తమకు వచ్చే అవకాశం ఉందని ఎన్డీఏ అంచనా వేస్తోంది. వైసీపీ ఇప్పటికే మద్దతు ప్రకటించగా, తటస్థ పార్టీలైన బిజూ జనతాదళ్ (బీజేడీ), బీఆర్ఎస్ మద్దతు కోసం కూడా ఎన్డీఏ ప్రయత్నిస్తోంది.సంఖ్యాబలం లేనప్పటికీ ఇండియా కూటమి తమ అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. సుదర్శన్ రెడ్డి ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ అంతరాత్మ ప్రబోధానికి అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు. ఆయన ఢిల్లీ, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లలో పర్యటించి ఇండియా కూటమి పార్టీల మద్దతు కోరారు. చాలా విపక్ష పార్టీల అధినేతలు తమ మద్దతు ఆయనకేనని ప్రకటించాయి.ఈ ఎన్నికలో మొత్తం 782 మంది ఎంపీలు ఓటు వేయడానికి అర్హులు. పూర్తి ఓటింగ్ జరిగితే గెలుపునకు కనీసం 392 ఓట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఇరు కూటములు తమ అభ్యర్థి గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ప్రధాని మోదీ కూడా సెప్టెంబర్ 8న ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. ఈ ఎన్నికలు భారత రాజకీయాల్లో కీలక ఘట్టంగా మారనున్నాయి.

# అమెరికా యూ టర్న్ దిశగా అడుగులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్) భారత్‌పై సుంకాలు విధించినందుకు డొనాల్డ్ ట్రంప్ మనోవేదనకు గురవుతున్నారు. భారత్‌తో పాటు చైనాకు అమెరికా దూరమయ్యాయని, చైనాకు దగ్గరయ్యాయని మధనపడుతున్నారు. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీఓ సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్.సుంకాలతో దెబ్బతీసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ దూరమయినందుకు బాధపడుతున్నారు. భారత్‌తో పాటు రష్యా తమకు దూరమైనట్టు అని భావిస్తున్నట్టు తెలిపారు. చైనాకు ఈ రెండు దేశాలు దగ్గరయ్యాయని అన్నారు. ఇటీవల చైనాలో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌ల ఫోటోను తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో షేర్ చేశారు ట్రంప్. మూడు దేశాల మధ్య మైత్రీ చాలా కాలం కొనసాగుతుందని భావిస్తునట్టు పేర్కొన్నారు ట్రంప్. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్ సుంకాలకు విరుగుడుపై లోతుగా చర్చించారు. దీనిపై స్పందించారు ట్రంప్.'భారత్, రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తుందని చాలా నిరాశ చెందాను. నేను వారికి ఆ విషయాన్ని తెలియజేశాను. మేము భారతదేశంపై చాలా పెద్ద సుంకం విధించాము. 50 శాతం సుంకం, చాలా ఎక్కువ సుంకం." అంటూ ట్రంప పశ్చాత్తాపపడుతున్నారు. భారత్‌పై సుంకాలు విధించినందుకు లోలోన ఆయన బాధపడుతున్నారు. తన తీరు తోనే బద్ధశత్రువులైన భారత్, చైనాలో ఏకమైనట్టు ట్రంప్ ఆవేదన చెందుతున్నట్టు తెలుస్తోంది. భారత్, రష్యా, చైనా లాంటి శక్తివంతమైన దేశాలు ఏకం కావడం అమెరికాకు చాలా నష్టమనే భావన ఆ దేశం లోని పలువురు ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.తనపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత సంబంధాన్ని గుర్తు చేసుకుంటున్నారు. "నేను నరేంద్ర మోదీతో చాలా బాగా కలిసిపోతాను. ఆయన చాలా గొప్పవాడు. ఆయన రెండు నెలల క్రితం ఇక్కడి వచ్చి వెళ్లారు" అని ట్రంప్ అన్నారు. భారతదేశం మరియు అమెరికా మధ్య "చాలా ప్రత్యేకమైన సంబంధం" ను అధ్యక్షుడు పునరుద్ఘాటించారు, అప్పుడప్పుడు విభేదాలు ఉన్నప్పటికీ తాను, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "ఎల్లప్పుడూ స్నేహితులుగా" ఉంటామని స్పష్టం చేశారు.భారతదేశంతో సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి మీరు సిద్ధంగా ఉన్నారా అని విలేకరులు అడిగినప్పుడు, "నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను. భారత ప్రధాని మోదీతో స్నేహంగా ఉంటాను. ఆయన గొప్ప ప్రధానమంత్రి. నేను ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటాను, కానీ ఈ ప్రత్యేక సమయంలో ఆయన ఏమి చేస్తున్నారో నాకు నచ్చడం లేదు. కానీ భారతదేశం-అమెరికా మధ్య చాలా ప్రత్యేకమైన సంబంధం ఉంది. చింతించాల్సిన అవసరం లేదు. మనకు అప్పుడప్పుడు ఇలాంటి క్షణాలు ఉంటాయి." అంటూ పేర్కొన్నారు.

డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. "ఈ పోస్ట్‌పై ప్రస్తుతానికి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేను" అని అన్నారు. ఇదిలావుంటే, గత నెలలో న్యూఢిల్లీపై ట్రంప్ విధించిన 50 శాతం సుంకాల తర్వాత భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు సంవత్సరాలలో అత్యంత కనిష్ట స్థాయికి దిగజారాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై భారత్‌పై అమెరికా 25 శాతం బేస్ సుంకాలను, మరో 25 శాతం లెవీని విధించింది.అమెరికాలోని ప్రముఖ టెక్నాలజీ సంస్థల అధిపతులు, సీఈవోలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇచ్చారు. వైట్‌హౌస్‌లో మెలానియా ట్రంప్ ఆధ్వర్యంలో జరిగిన ఏఐ ఈవెంట్ అనంతరం ఈ డిన్నర్ ఏర్పాటు చేశారు. దీనికి టిమ్‌కుక్, సుందర్ పిచాయ్, జుకర్‌బర్గ్, సత్యనాదెళ్ల వంటి పలువురు టెక్ దిగ్గజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమెరికాలో పెట్టుబడుల గురించి ట్రంప్ వారిని సూటిగా ప్రశ్నించారు. ఇన్నాళ్లూ మీరు ఇతర దేశాల్లో పెట్టుబడులు పెట్టింది చాలు. ఇక స్వదేశానికి తిరిగిరండి..ఎంత పెట్టుబడి పెడతారు? అంటూ యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను ట్రంప్ అడిగారు.

# రెండు కోట్లు దాటిన లడ్డూ

హైదరాబాద్, సెప్టెంబర్ 6, వినాయక చవితి ఉత్సవాలు అంటేనే ముందుగా ముంబై తరువాత అందరికీ గుర్తుకు వచ్చేది మన భాగ్యనగరమే. మరీ ముఖ్యంగా ఖైరతాబాద్ భారీ గణనాధుడు, బాలాపూర్ గణపతి లడ్డూ వేలం పాట. తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, వినాయక లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్ధాల చరిత్ర. అయితే గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా రాజేంద్రనగర్‌లో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది.హైదరాబాద్‌లో గణపతి లడ్డూ వేలంలో రికార్డ్ సృష్టించింది. రాజేంద్రనగర్ సన్ సిటీలోని రిచ్‌మండ్ విల్లాలో ఏకంగా రూ.2.32 కోట్లు పలికింది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో నిర్వహించిన వేలంపాటలో గణపతి లడ్డూ ఏకంగా రూ. 2.32 కోట్లకు అమ్ముడుపోయింది. శుక్రవారం జరిగిన ఈ వేలంపాటలో గత ఏడాది రికార్డును తిరగరాస్తూ ఈ భారీ ధర పలికింది. ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ వేలంపాటకు స్థానిక భక్తులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా హాజరవుతుంటారు. ఈ సారి రూ. కోటి నుంచి వేలం మొదలుపెట్టినట్లు సమాచారం. గతేడాది ఇదే కమ్యూనిటీలో లడ్డూ రూ.1.87కోట్లు పలికింది

## వణికిస్తున్న విషజ్వరాలు

నిజామాబాద్, సెప్టెంబర్ 5, కామారెడ్డి జిల్లాలో డెంగ్యూ పంజా విసురుతుంది. మరోవైపు చిన్నారులకు సర్ది దగ్గు వైరల్ జరాలతో సతమతమవుతున్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఉన్న సరిపడ మందులు కూడా అందుబాటులో ఉండడం లేదు. మరోవైపు వైద్య సేవలు కంటి తుడుపు చర్యలుగా చేపడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ప్లేట్ ప్లేట్లు తగ్గి ఆసుపత్రుల పాలవుతున్నారు.సరైన అవగాహన లేక వ్యాధి బారిన పడుతున్నారని వైద్యులు అంటున్నారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వైరల్ పేవర్, డెంగ్యూ, గూనియా లాంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరవని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వాసుపత్రులకు వస్తున్న రోగులను కొందరు వైద్యులు ప్రైవేట్ క్లినిక్లు ఏర్పాటు చేసుకొని అక్కడికి రెఫర్ చేస్తున్నట్లు రోగుల ఆరోపిస్తున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ బారిన పడి రోగులు చికిత్స పొందుతుండగా మరి కొంతమంది రోగులు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయానికి రావడంలేదని రోగు లు ఆరోపిస్తున్నారు. వచ్చిన రోగులకు వైద్య సేవలను కంటి తుడుపు చర్యగా సేవలందిస్తున్నారని రోగులు పేర్కొంటున్నారు. ప్రైవేట్ క్లినిక్ ఏర్పాటు చేసుకొని ఎక్కువ శ్రద్ధ ప్రైవేట్ ఆస్పత్రులపైనే వైద్యులు మొగ్గు చూపుతున్నారని రోగుల ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు కామారెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి ఓపి రోగులు 500 వరకు వస్తుండగా అడ్మిట్ మాత్రం 50 వరకు మాత్రమే రోగులు చేరుతున్నారు.మిగతా రోగులు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సలు పొందుతున్నారు.

## బంగారం, వెండి ధరలు తగ్గుతాయా

ముంబై, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్) బుధవారం జరిగిన 56వ సమావేశంలో జీఎస్టీ కౌన్సిల్ తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలను ప్రకటించింది. జీఎస్టీని ప్రస్తుత నాలుగు-శ్లాబ్ నిర్మాణం 5, 12, 18, 28 శాతం నుండి 5, 18 శాతం రెండు-శ్లాబ్ నిర్మాణానికి కుదించారు. కానీ, హై-ఎండ్ కార్లు, పొగాకు, సిగరెట్లు వంటి కొన్ని ఎంపిక చేసిన వస్తువులకు ప్రత్యేక 40 శాతం స్లాబ్ ప్రవేశపెట్టారు. ఈ కొత్త జీఎస్టీరేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి వస్తాయి.జూలై 1, 2017న ప్రవేశపెట్టినప్పటి నుండి జీఎస్టీ వ్యవస్థ అతిపెద్ద సంస్కరణను చూసింది. చాలా రోజువారీ గృహావసర వస్తువులు తక్కువ పన్ను శ్లాబులలోకి వచ్చే అవకాశం ఉంది, కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత చౌకగా ఉంటాయి. జీఎస్టీ స్లాబ్ మార్పుల తర్వాత బంగారం, వెండిపై జీఎస్టీ రేటు మారలేదు.బంగారం, వెండి ఆభరణాలపై జీఎస్టీ 3 శాతం వద్దే ఉంది. తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం ఉంటుంది. అదే సమయంలో బంగారు నాణేలు, కడ్డీలు 3 శాతం జీఎస్టీని కలిగి ఉంటాయి. అందువల్ల జీఎస్టీ 2.0 సంస్కరణలు బులియన్ల డిమాండ్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపవు. మీరు భారతదేశంలో 10 గ్రాముల బంగారు ఆభరణాలను కొనుగోలు చేసినప్పుడు, మీరు బంగారం విలువపై 3 శాతం జీఎస్టీ, తయారీ ఛార్జీలపై అదనంగా 5 శాతం జీఎస్టీ చెల్లిస్తారు.

# కుటుంబ బంధంలో దళపతి

హైదరాబాద్, సెప్టెంబర్ 6, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావేశాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపో?యింది. హరీశ్ రావు, సంతోష్ రావుల కన్నా కేసీఆర్ కే ఈ విషయంలో ఎక్కువ చెడ్డపేరు వచ్చిందని చెప్పాలి. కల్వకుంట్ల కవితను తొలినాళ్లలోనే కంట్రోల్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండకపోవచ్చని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. శృతి మించిపోయే వరకూ వేచి ఉండటంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, దీని నుంచి బయటపడటం ఇక కష్టమేనని అంటున్నారు నిజానికి కవిత ఆరోపించినట్లుగా కేసీఆర్ ఎవరి మాట వినరు. ఎవరో చెబితే ఆయన తన నిర్ణయాన్ని అమలు పర్చే రకం కాదు. తనకంటూ ఒక ఆలోచన ఉంటుంది. ఆ ఆలోచన ప్రకారమే కేసీఆర్ వెళతారు. హరీశ్ రావు కానీ, సంతోష్ రావు కానీ, జగదీశ్ రెడ్డి కానీ ఆయన నిర్ణయాలను అమలు పర్చేవారే. అంతే తప్ప ఆయనను ప్రభావం చేసే శక్తి ఎవరికీ లేదు. అందుకే కవిత చేసిన వ్యాఖ్యల్లో ఆయనను ఎవరో మభ్యపెడుతున్నారని కానీ, లోబర్చుకున్నారని కానీ తెలంగాణ సమాజం భావించే పరిస్థితి ఉండదు. రక్తపు చుక్క పడకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న కేసీఆర్ రక్త సంబంధంతో ఇప్పుడు తన పార్టీకే ముప్పు తెచ్చుకున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# మనిషి 150 ఏళ్లు బతకొచ్చా...

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య అమరత్వం గురించి చర్చకు రావడం ఆసక్తిని రేపుతున్నది. అవయవ మార్పిడి ద్వారా ఎవరికైనా అమరత్వం సాధ్యమేనా? ఈ ఆసక్తికర చర్చ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగింది.బీజింగ్‌లో మిలిటరీ కవాతు సందర్భంగా వీరిద్దరూ కలుసుకున్న వేళ చర్చకు వచ్చిన అనూహ్యమైన అంశమిది.పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించారు."మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నా యవ్వనవంతులు అవుతున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచొచ్చు""ఈ శతాబ్దంలో మనిషి 150 ఏళ్లవరకు జీవించడం కూడా సాధ్యం కావచ్చని అంచనా వేస్తున్నారు" అని కూడా ఆయన చెప్పారు.షాంఘై సదస్సు సందర్భంగా బీజింగ్‌లో నిర్వహించిన మిలిటరీ కవాతు సందర్భంగా భేటీ అయిన ఈ ఇద్దరు అవయవాల మార్పిడి అంశంపై హా ట్ మైక్‌లో చర్చించుకున్నట్లు తెలుస్తోంది. పుతిన్ మాట్లాడిన విషయాలను ఆయన అనువాదకుడు మాండరిన్ భాషలో జిన్‌పింగ్‌కు వివరించడం గమనార్హం.'ఇటీవలే మానవ అవయవాల మార్పిడి పదేపదే జరుగుతోంది. దీనివల్ల వయసు మీద పడుతున్నప్పటికీ యవ్వనవంతులుగానే కనిపిస్తున్నారు. బహుశా వృద్ధాప్యాన్ని దూరం చేసి అమరత్వం సాధించేందుకు అవయవాల మార్పిడి ఉపయోగపడుతుందేమో' అని పుతిన్ వివరించారు. అయితే ఈ విషయాలేవీ బయటికి రాకుండా వారిద్దరు చిరునవ్వుతో ఏదో సరదా సంభాషణ జరుగుతున్నట్లుగా నటించారు.కానీ సామాజిక మాధ్యమం పుణ్యమా అని వీరి మాటలు బయటకు రావడం గమనార్హం. ప్రస్తుతం పుతిన్, జిన్‌పింగ్‌ల వయస్సు 72 ఏళ్లు. ఈ ఇద్దరు తమ దేశాలకు శాశ్వత అధ్యక్షులుగా ఉండాలని తాపత్రయపడేవాళ్లే. తన అధికారం నిలబెట్టుకోవడం కోసం పుతిన్ 2036 వరకు, అంటే అతనికి 83 సంవత్సరాలు వచ్చే వరకు రష్యాకు అధ్యక్షుడిగా ఉండేలా రాజ్యాంగాన్ని మార్చేయడం గమనార్హం.మరోవైపు జిన్‌పింగ్ కూడా 2018లోనే చైనా అధ్యక్ష పదవికి కాలపరిమితి తొలగించి బతికున్నంత వరకు తానే అధ్యక్షుడిగా ఉండేలా వీలు కల్పించుకున్నారు. బతికినంత కాలం తామే అధ్యక్షులుగా కొనసాగాలని భావించిన వీళ్లు అమరత్వం గు రించి మాట్లాడుకోవడం పెద్ద విషయమే కాదు. మరి అవయవ మార్పిడి తో అమరత్వం సాధ్యమేనా అన్న విషయం ఆరా తీస్తే.. అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలబడ్డాయి.ఎన్‌హెచ్‌ఎస్ బ్లడ్ అండ్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రకారం.. గత 30 సంవత్సరాల్లో ఒక్క యూకేలోనే అవయవ మార్పిడి ద్వారా లక్ష మంది ప్రాణాలను రక్షించినట్టు తె లుస్తోంది.జర్నల్ ఆఫ్ మెడికల్ ఎకనామిక్స్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం మూత్రపిండాల సగటు ఆయుర్దాయం 15 నుంచి 20 సంవత్సరాలు, కాలేయం 20 సంవత్సరాలు, గుండె 15 సంవత్సరాలు, ఊ పిరితిత్తులు 10 సంవత్సరాలు అని తేలింది.పుతిన్, జిన్ పింగ్‌లు కూడా బహుశా బహుళావయాల మార్పిడి గురించే మాట్లాడుకొని ఉంటారు. చివరగా ఇదే సైనిక కవాతు ప్రదర్శనలో ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పాల్గొన్నారు. అయితే పుతిన్ భేటీ అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు ఆశ్చర్యపరిచాయి.కిమ్ వెళ్లిపోగానే.. వారు కూ ర్చున్న ప్రదేశం వద్దకు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు కిమ్ కూర్చున్న కుర్చీని అదే పనిగా శుభ్రం చేస్తే, మరొకరు ఆయన వాడిన గ్లాసును జాగ్రత్తగా తీసుకెళ్లిపోయాడు.కిమ్‌కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు ఆ ప్రాంతంలో లే కుండా, ఆయన డీఎన్ఏ ఎవరికీ చిక్కకుండా ఇలా వ్యవహరించి ఉ ంటారు. ఇప్పుడు శరీరం తిరస్కరించని అవయవాలను సృష్టించే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. ఇందుకోసం జన్యుమార్పిడి చేసిన పందులను దాతలుగా వినియోగిస్తున్నారు.మానవ శరీరానికి సరిపోయే ట్రాన్స్‌ప్లాంటెడ్ అవయవాన్ని తయారుచేసేందుకు సీఆర్ఐఎస్‌పీఆర్ అని పిలిచే జన్యు ఎడిటింగ్ సాధనంతో పందిలోని కొన్ని జన్యువులను తొలగించి, మానవ జన్యువులను జోడించారు.ఇందుకోసం ప్రత్యేకమైన పందులను పెంచుతున్నారు. వాటి అవయవాల సైజు మనుషులకు సరిపోవడమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు.ఈ రంగం ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నా, గుండె, కిడ్నీ ఆపరేషన్లు జరిగిపోయాయి. ఈ ఆపరేషన్ల కోసం అంగీకరించిన ఇద్దరు వ్యక్తులు ట్రాన్స్‌ప్లాంటేషన్ మెడిసిన్ రంగంలో మార్గదర్శకులుగా నిలిచిపోతారు. వారిద్దరూ మరణించినప్పటికీ ఒక జాతికి చెందిన కణాలు, కణజాలాలు, అవయవాలను మరో జాతిలోకి ప్రవేశపెట్టడానికి ఉపయోగపడే అడ్వాన్స్ జెనోట్రాన్స్‌ప్లాంటేషన్‌కు సహాయకారులుగా నిలిచారు.మరోపక్క మానవ కణాలనుంచే కొత్త అవయవాలను సృష్టించే పద్ధతి కూడా పెరుగుతోంది. శరీరంలోని ఏ కణంలోనైనా, కణజాలంలోనైనా పెరిగే సామర్థ్యం స్టెమ్ సెల్స్‌కు ఉంది.డిసెంబర్ 2020 లో యూకే పరిశోధకులు (యుసిఎల్ ఫ్రాన్సిస్ క్రిక్ ఇన్‌స్టిట్యూట్) మానవ రోగ నిరోధక వ్యవస్థలో ముఖ్యభాగమైన థైమస్‌ను సృష్టించడంలో విజయం సాధించారు. మూలకణాలు, బయో ఇంజినీరింగ్ స్కాఫోల్డ్ సాయంతో దీన్ని రూపొందించారు. దీనిని ఎలుకలకు అమర్చినప్పుడు, ఇది బాగా పనిచేస్తున్నట్టు కనిపించింది.రోగి కణజాలం నుంచి మూలకణాలను ఉపయోగించి మానవ పేగులోని ఒక భాగాన్ని పెంచినట్లు లండన్‌లోని గ్రేట్ ఆర్మండ్ స్ట్రీట్ హాస్పిటల్ శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సాంకేతికత ఏదో ఒక రోజు పిల్లల పేగులలో సమస్యలను పరిష్కరించడానికి బాటలు పరుస్తుంది. కానీ ఈ పరిశోధన వ్యాధుల చికిత్స కోసమే కానీ, ప్రజల ఆయుర్దాయాన్ని 150 సంవత్సరాలకు పెంచడానికి కాదు.గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌తో భేటీ అయిన అనంతరం ఇలాంటి జాగ్రత్తలే తీసుకున్నారని సమాచారం.ఆయన మలాన్ని తీసుకెళ్లడానికి ప్రత్యేకంగా ఒక సూట్‌కేసుతో బాడీగార్డులు రావడం గ మనార్హం. తమ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బయటపడ కుండా ఉండేందుకే ప్రపంచ నేతలు ఇలా జాగ్రత్తలు పాటిస్తున్నారేమో!

## జాగృతి కవిత చేరుతుందా...

హైదరాబాద్, సెప్టెంబర్ 6, భారత రాష్ట్రసమితి(బీఆర్ఎస్)పై సంచలన తిరుగుబాటు చేసి.. పార్టీ సస్పెండ్‌కు గురైన కల్వకుంట్ల కవిత ఇప్పుడు తన స్వచ్ఛంద సంస్థ జాగృతి పేరుతో రాజకీయం చేయాలని భావిస్తోంది. అయితే ఈ ఆలోచనలను కూడా ఆదిలోనే తుంచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. శత్రుశేషం ఉండొద్దన్న కారణంతో తన తోడబుట్టిన చెల్లెలు కల్వకుంట్ల కవితపై రాజకీయంగా కఠిన వైఖరి అవలంబిస్తున్నారుబీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు, సీఎం కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడు సంతోష్‌కుమార్‌పై కవిత అవినీతి ఆరోపణలు చేశారు. దీంతో వెంటనే ఆమెపై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ చర్య కేవలం కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికే కాక, ఆమె పార్టీలోని ప్రభావాన్ని తగ్గించే లక్ష్యంతో జరిగినట్లు కనిపిస్తోంది. కేటీఆర్, తన తండ్రి కేసీఆర్‌తో కలిసి ఎర్రవలి ఫామ్ హౌస్‌లో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, కవిత రాజకీయ కదలికలను అడ్డుకోవడానికి కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.తెలంగాణ జాగృతి సంస్థ, కవిత రాజకీయ గుర్తింపుకు ప్రధాన ఆధారంగా ఉంది. అయితే, కేటీఆర్ ఈ సంస్థను కవిత చేతిలో నుంచి లాగేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా, జాగృతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన రాజీవ్ సాగర్, రాజారాం యాదవ్, మఠం బిక్షపతి వంటి నేతలను కేటీఆర్ రంగంలోకి దింపారు. ఈ నేతలు హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో కవితపై తీవ్ర విమర్శలు చేశారు. రాజీవ్ సాగర్, జాగృతి సంస్థలో కవితకు ఎలాంటి హక్కు లేదని, సంస్థ బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఏర్పడిందని, దాని నిర్వహణకు తమకే అర్హత ఉందని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కేటీఆర్ ఆధ్వర్యంలో జాగృతిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో భాగమని స్పష్టమవుతోంది.కవిత బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన వెంటనే జాగృతిలో చీలిక రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్ కవితను రాజకీయంగా ఒంటరిని చేయడానికి జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ఒక కీలక అడుగుగా కనిపిస్తోంది. ఈ చీలిక జాగృతి సంస్థ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చింది. కేటీఆర్ చర్యలు, బీఆర్ఎస్‌లో తన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకోవడానికి, కవిత రాజకీయ ప్రభావాన్ని పూర్తిగా తగ్గించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. జాగృతి సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా, కవిత రాజకీయ గుర్తింపును బలహీనపరచడం కేటీఆర్ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని రాజీవ్ సాగర్ వంటి నేతలు చెప్పడం, కేటీఆర్ వ్యూహంలో కేసీఆర్ మద్దతు ఉందనే సంకేతాన్ని ఇస్తోంది. ఈ నేపథ్యంలో, కేటీఆర్ చర్యలు బీఆర్ఎస్‌లో రాజకీయ నియంత్రణను తన చేతిలో ఉంచుకోవడానికి ఒక బలమైన ప్రయత్నంగా కనిపిస్తున్నాయి

## రాత్రికి రాత్రే సమాధుల మయం

హైదరాబాద్, సెప్టెంబర్ 6, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో లాభాల కోసం కొంతమంది ఎంతటి దారుణ చర్యలకు వెళ్తారో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. స్థానికంగా ఒక కుటుంబానికి చెందిన ఆరు సమాధులను రాత్రికి రాత్రే మాయం చేసిన ఘటన వెలుగులోకి రావడంతో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మొదట ఆ భూమి యజమానులు తమ పొలంలోని ఒక భాగాన్ని శంకరయ్య అనే రియల్ ఎస్టేట్ వ్యాపారికి విక్రయించారు. అయితే ఆ స్థలంలో పెద్దల సమాధులు ఉండటంతో ఆ చిన్నభాగాన్ని అమ్మకుండా మినహాయించారు. తరువాత శంకరయ్య ఆ భూమిని రవి అనే మరో వ్యాపారికి అమ్మేశాడు. కానీ సమాధులు తాను కొన్న స్థలంలో అడ్డుగా ఉన్నాయన్న కారణంతో.. రాత్రివేళల్లో ఆ సమాధులను తవ్వించి నిర్మాణాల ఆనవాళ్లను తొలగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, సమాధులలోని హస్తికలను సైతం ఎత్తుకుపోయారని బాధితులు చెబుతున్నారు.దాదాపు 24 ఏళ్లుగా తమ కుటుంబానికి చెందిన పూర్వీకుల సమాధులు ఇక్కడే ఉన్నాయని బాధితులు తెలిపారు. అలాంటి పవిత్ర స్థలాన్ని ధ్వంసం చేయడం మానవీయ విలువలకు విరుద్ధమని.. ఆ చర్యతో తాము తీవ్ర మనోవేదనకు గురయ్యామని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమ భూమిని తిరిగి అప్పగించాల్సిందిగా.. అలాగే ఈ దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు కూడా స్పందించారు. సమాధులు కేవలం మట్టి గుట్టలు కాదు, అవి మన పూర్వీకుల జ్ఞాపకాలు.. మన చరిత్రలో భాగం" అని స్థానికులు పేర్కొన్నారు. లాభాల కోసం పితృదేవతల సమాధులను ధ్వంసం చేయడం నేరమే కాకుండా సమాజాన్ని కలవరపరిచే చర్య అని వారు అభిప్రాయపడ్డారురియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రస్తుతం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ.. ఆ రంగంలో నియంత్రణ లేకపోతే ఇలాంటి అనైతిక ఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు భూముల పర్యవేక్షణను కఠినతరం చేసి.. పూర్వీకుల సమాధులను పరిరక్షించే చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అందుకే అధికారులు వెంటనే చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, సమాజంలో శాంతి భద్రతలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నైతిక విలువలు పక్కనబెడితే, సమాజం మొత్తానికి ఇది ముప్పుగా మారే అవకాశం ఉంది. మహేశ్వరం ఘటన అందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచింది.

## గ్రేటర్ లో 11 లక్షల మందికి చీరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 6, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దసరా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ సంవత్సరం బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు రెడీ అవుతోంది. మూడు రోజులు పాటు కార్నివాల్ తరహాలో బతుకమ్మ వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం రెడీ అయ్యింది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా నగరంలోని 11 లక్షల మందికి బతుకమ్మ కానుక ఇవ్వనుంది..గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఒక్కరు, ఇద్దరు కాదు ఏకంగా 11 లక్షల మందికి దసరా పండుగ కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఆడపడుచులకు దసరా పండుగ కానుకతో పాటుగా.. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ స?ష్టించేలా కార్యక్రమాలు రూపొందిస్తుంది. ఇంతకు జీహెచ్ఎంసీ ఏం చేయబోతుంది అంటే.. ఈ సంవత్సరం నిర్వహించబోయే బతుకమ్మ ఉత్సవాలను గిన్నిస్ బుక్ రికార్డుల్లోకి ఎక్కించడమే లక్ష్యంగా జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేస్తోందిఈ సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను భారీ ఎత్తున నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ రెడీ అవుతోంది. దీనిలో భాగంగా ఏకంగా 11 లక్షల మందితో బతుకమ్మ సంబురాలు నిర్వహించబోతుంది. అలానే వీరందరికి బతుకమ్మ చీరలను కూడా పంపిణీ చేయనున్నారు. ఈక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 11 లక్షల మంది స్వయం సహాయక సభ్యులకు పంపిణీ చేయడం కోసం సర్కార్ 11 లక్షల బతుకమ్మ చీరలను కేటాయించనుంది.బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కోసం సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించబోతున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు కేరళలో నిర్వహించే ఓనం పండుగ మాత్రమే ఇలాంటి రికార్డు క్రియేట్ చేయగా.. ఈసారి బతుకమ్మ ఉత్సవాలతో ఆ రికార్డును బ్రేక్ చేసేందుకు జీహెచ్ఎంసీ రెడీ అయినట్లు తెలుస్తోంది. ఈ నెల 21 నుంచి బతుకమ్మ ఉత్సవాలు, నవరాత్రులు మొదలవుతున్న సంగతి తెలిసిందే.ఈక్రమంలో సెప్టెంబర్ 27న సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్నివాల్ ఉత్సవాలు నిర్వహించబోతున్నారు. ఆ మరుసటి రోజు అనగా సెప్టెంబర్ 28న ఎల్బీ స్టేడియంలో బతుకమ్మ గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమం నిర్వహిస్తారు. 11 లక్షల మంది ఈ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత సెప్టెంబర్ 29న పీపుల్స్ ప్లాజా వద్ద ఉత్తమ బతుకమ్మ పోటీలు నిర్వహించబోతున్నారు. అలానే సెప్టెంబర్ 30వ తేదీన ట్యాంక్‌బండ్ వద్ద అంగరంగ వైభవంగా పూల పండుగ నిర్వహించనున్నారు.బతుకమ్మ వేడుకల నేపథ్యంలో నగరంలోని సుమారు 30 సర్కిళ్ల నుంచి మహిళలను శిల్పకళా వేదిక వద్దకు తరలించేందుకు గాను.. 150 బస్సులను వినియోగించబోతున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఈ బతుకమ్మ కార్యక్రమంలో భాగంగా అప్పర్ ట్యాంక్ బండ్ పై స్పెషల్ పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలానే రాష్ట్రంలోని పలు చేతివృత్తుల వారు తయారు చేసిన కళాఖండాలు, ఇతర ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించడమే కాక విక్రయించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు నెక్లెస్ రోడ్డులో మూడు రోజుల పాటు.. తెలంగాణ వంటకాలతో స్పెషల్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

## గ్రానైట్ లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు



చంద్రగిరి ఆర్టీసీ బస్సు ఒక గ్రానైట్ లారీని ఢీకొన్న ఘటనలో 30 మందికి గాయాల కాగా వారిలో ఐదుగురికి కి తీవ్ర గాయాలు అయ్యాయి. నాయుడుపేట ?పూతలపట్టు ప్రధాన రహదారిలోని చంద్రగిరి మండలం, అగరాల పంచాయితీ సమీపంలో ఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున ముందు వెళ్తున్న గ్రానైట్ లారీని ఆర్టీసీ బస్సు ఢీకొంది. బస్సు 48 మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి తిరుపతికి వస్తుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతోనే ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను రూయా ఆసుపత్రికి తరలించారు.

## సిటీలో పెరుగుతున్న గే యాప్ కల్చర్

హైదరాబాద్, సెప్టెంబర్ 6, హైదరాబాద్‌లో కొత్త కల్చర్ వెలుగులోకి వచ్చింది. కొందరు యువకుల మధ్య అనైతిక సంబంధాలు స్వలింగ సంపర్కానికి దారి తీస్తున్నాయి. అయితే గే యాప్‌ల ద్వారా ఈ కల్చర్ శరవేగంగా విస్తరిస్తోంది. చెప్పాలంటే.. గే యాప్‌ల ద్వారా పరిచయాలు, పార్టీలు చేసుకుంటోన్న వైనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. పోలీసులు దర్యాప్తులో సైతం సంచలనాలు వెలుగులోకి వచ్చాయి. పలు గే డేటింగ్ యాప్స్‌లో.. వందలాది మంది స్వలింగ సంపర్కులు రిజిస్టర్లయినట్లు వెలుగులోకి వచ్చింది. యాప్స్ ద్వారా పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయాలు.. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ రాకెట్‌ను నడిపిన ప్రధాన నిందితుడు ఎం. రామకాంత్ అలియాస్ కిరణ్ (44), చిలకలగూడకు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగి, అతని సహచరుడు ముదవత్ ప్రసాద్ (30), ఎల్‌బీ నగర్‌కు చెందిన ఒక వాక్యూమ్ టెక్నీషియన్. వీరిద్దరూ బెంగుళూరులోని ఒక నైజీరియన్ సరఫరాదారు నుండి ఎండీఎంఏ (ఎక్స్‌టసీ)ను గ్రాముకు 4,000 నుండి 10,000 రూపాయలకు కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో 7,000 నుండి 15,000 రూపాయలకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వారు గ్రిండర్ యాప్‌లో కోడ్ వర్డ్స్ లేదా సింబల్స్ ద్వారా విక్రయించేవారు. ఉదాహరణకు, డ్రగ్స్ అవసరమైతే 'రాకెట్' లేదా 'పావురం' వంటి సింబల్స్‌ను వారి ప్రొఫైల్‌లలో ఉంచేవారు. యాప్స్ ద్వారా వేగంగా విస్తరిస్తున్న కల్చర్ రామకాంత్, కర్నూలు స్వస్థలంగా గల వ్యక్తి, హైదరాబాద్‌కు 2000లో వచ్చాక స్వలింగ సంపర్క కార్యకలాపాలలో పాల్గొనడం ప్రారంభించాడు. మొదట ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ వంటి ప్రజా స్థలాల్లో పరిచయాలు చేసుకున్న అతను, తర్వాత గ్రిండర్ యాప్‌కు మారాడు. అతను డ్రగ్స్‌ను సరఫరా చేయడమే కాక, స్వయంగా వినియోగించేవాడు. యువతను ఆకర్షించడానికి డ్రగ్స్‌ను ఉపయోగించేవాడు. ఈ క్రమంలో అతను హెచ్‌ఐవీ సోకినప్పటికీ, అసురక్షిత లైంగిక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు డ్రగ్ పెడ్లర్లతో పాటు నైజీరియన్ అరెస్ట్ సమాచారం ఆధారంగా, ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, చిలకలగూడ పోలీసులు సీతాఫలమండిలోని రామకాంత్ ఫ్లాట్‌పై దాడి చేసి, 100 గ్రాముల ఎండీఎంఏ, 10 మొబైల్ ఫోన్‌లు, ఒక వెయిటింగ్ మెషీన్‌ను స్వాధీనం చేసుకున్నారు, ఇవన్నీ సుమారు 15 లక్షల రూపాయల విలువైనవి. ఈ దాడిలో ఇద్దరు పెడ్లర్లతో పాటు, ఒక జనరల్ సర్జన్, ఐటీ రిక్రూటర్, సెక్స్ వర్కర్ సహా ఏడుగురు వినియోగదారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ వినియోగదారులలో ఒకరు హెచ్‌ఐవీ పాజిటివ్‌గా గుర్తించబడ్డారు. ఇది ఆరోగ్య సమస్యలపై తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. గే యాప్స్‌తో పరిచయాలు, పార్టీలు గే పార్టీలో డ్రగ్స్ వినియోగం పెరుగుతోందంటున్న పోలీసులు.. గ్రిండర్ వంటి గే డేటింగ్ యాప్స్ స్వలింగ సంపర్కుల సమాజంలో పరిచయాలను సులభతరం చేయడానికి ఉపయోగపడుతున్నప్పటికీ, ఈ రాకెట్ వంటి సంఘటనలు ఈ యాప్స్ దుర్వినియోగం కావడం వల్ల సామాజిక, ఆరోగ్య సమస్యలను లేవనెత్తుతున్నాయి. పోలీసులు గుర్తించిన ప్రకారం, ఈ రాకెట్‌లోని నిందితులు జిమ్‌కి వెళ్లే యువతను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్నారు. డ్రగ్స్ వినియోగం, అసురక్షిత లైంగిక కార్యకలాపాల కలయిక హెచ్‌ఐవీ వంటి రోగాల వ్యాప్తికి దారితీస్తుందని పోలీసులు హెచ్చరించారు. ఈ రాకెట్‌లోని ప్రధాన నిందితులు గతంలో 2024 జులైలో ఇదే తరహా ఆరోపణలతో అరెస్టయ్యారు, కానీ బెయిల్‌పై విడుదలైన తర్వాత మళ్లీ డ్రగ్ వ్యాపారాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం, వారిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టం, 1985 కింద కేసు నమోదు చేయబడింది. రామకాంత్, ప్రసాద్‌ను జుడీషియల్ రిమాండ్‌కు పంపగా, వినియోగదారులకు రిహాబిలిటేషన్ కోసం నోటీసులు జారీ చేయబడ్డాయి. గే పార్టీలో డ్రగ్స్ వినియోగం పెరుగుతోందంటున్న పోలీసులు పోలీసులు యువతను డ్రగ్స్, అసురక్షిత కార్యకలాపాల నుండి దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న మరిన్ని వ్యక్తులను గుర్తించేందుకు రామకాంత్ ఫోన్ రికార్డులు, సోషల్ మీడియా కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. ఇలాంటి ఇతర రాకెట్‌లు ఉన్నాయనే అనుమానంతో దర్యాప్తు కొనసాగుతోంది. గే పార్టీలలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై నిఘా మరింత కఠినతరం చేయాలని అధికారులు భావిస్తున్నారు.

### ప్రియురాలితో కలిసి భర్త ఘాతుకం

### భార్యకు గడ్డిమందు తాగించిన వైనం

విజయనగరం ప్రియురాలితో కలిసి కట్టుకున్న భర్తే తనను చంపడానికి యత్నించాడని ఓ మహిళ వాపోయింది. వంగర మండలంలోని జగన్నాథవలసకి చెందిన చిన్నారావు, సాయికుమారికి ఈ ఏడాది ఫిబ్రవరి 16న పెళ్లయింది. తన భర్తకు వివాహేతర సంబంధం ఉండడంతో తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరిగేవన్నారు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి ప్రియురాలితో కలిసి బలవంతంగా గడ్డిమందు తాగించాడని తెలిపింది. ప్రస్తుతం బాధితురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

# అందమైన ఆహారం వెనుక..

# అంతులేని కల్తీ ఆహార విక్రయం

హైదరాబాద్, సెప్టెంబర్ 6, నోరూరించే రుచికర ఆహారం తిందామని హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఆశ్రయిస్తున్న ప్రజల ఆరోగ్య చెలగాటమాడుతూ వ్యాపారం నిర్వహిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులు. ఉప్పల్ నియోజకవర్గంలోని పెద్ద పెద్ద హోటల్ నుంచి చిన్న చిన్న హోటల్లు రెస్టారెంట్ ఫాస్ట్ సెంటర్లు అందరూ ఒకటే బాటగా నాణ్యత లేని ఆహార పదార్థాలు వంటకాలు తయారుచేసి అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు మల్లాపూర్ నాచారం చిల్కానగర్ ఉప్పల్ ప్రాంతాలలో రోడ్ సైడ్ ఫుడ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కుప్పలు తెప్పలుగా ఎక్కడపడితే అక్కడ పెట్టి నాణ్యత లేని ఆహార పదార్థాలు తయారు చేస్తూ అనారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. శుభ్రతను గాలికి వదిలేసి ప్రధానంగా మాంసాహారం విక్రయాలను నిర్వహించి హోటలు రెస్టారెంట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. కొంతమంది యజమానులు లైవ్ లో మటన్ చీకులను స్వయంగా కొనుగోలు చేసి వాటిని తమ తమ హోటల్ రెస్టారెంట్ విక్రయిస్తూ 80 శాతం నిబంధనలు పాతర వేసి వంటకాలు తయారు చేస్తూ భోజనం భోజన ప్రియులకు షాక్ ఇస్తున్నారు.రంగు సాసులతో కలిపి వంటకాలు చూస్తూ వారి బిల్లు చెల్లించి వెళ్తున్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కల్తీ ఆహార విక్రయాలపై అటు జిహెచ్ఎంసి కానీ నిఘా పెట్టాల్సిన విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కానీ వీటి జోలికి వచ్చిన దాఖలాలే లేవు. చనిపోయిన రోగాల బారిన పడిన గొర్రె మేక మాంస విక్రయాలు భారీ ఎత్తున జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని ఆరోపలు సైతం వినపడుతున్నాయి. చనిపోయిన మేక కోడి మాంసాలను ఫ్రిజ్లో నిలువ నిలువ చేస్తూ ఆయా మటన్ చికెన్ లతోనే ఆహార వంటకాలు తయారుచేసి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి ఈ ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్లు. చిన్న చిన్న హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రోడ్ సైడ్ వ్యాపారాలు సాగించేవారు ఆహార పదార్థాలకు తమదైన స్టైల్ లో పేర్లు పెట్టి భోజనం లేని ఆకర్షిస్తూ నాణ్యతలేని భోజనానికి సప్లై చేస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడుతుంటే వీరు మాత్రం నాణ్యతలేని భోజనాన్ని పెట్టి జేబులు నింపుకుంటున్నారు. అసలే వేసవి కాలం రావడంతో రంగురంగులుగా కలర్లు సాసులతో ఫాస్ట్ ఫుడ్ తయారుచేసి సప్లై చేయడం వల్ల ఫాస్ట్ ఫుడ్ ప్రియులు అనారోగ్యపాలు పడుతున్నారని పలువురు వాపోతున్నారు.చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు ఫాస్ట్ ఫుడ్ మీద ఆకర్షణ పడేవిధంగా ఫాస్ట్ ఫుడ్ యజమాన్యాలు కలర్లను సాసులను తో ఆకర్షించే విధంగా చేయడం ద్వారా సాయంత్రం కాగానే ఫాస్ట్ ఫుడ్ లకు క్యూ కడుతున్నారు ప్రజలు. ఫాస్ట్ ఫుడ్ ఆహారం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నప్పటికీ వీరు చేసే మాయాజాలంతో ప్రజలు ఆకర్షితులై ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై నిఘా కొరవడంతోనే కుప్పలు తెప్పలుగా ఫస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్టుకొస్తున్నాయని మరికొందరు ఆరోపిస్తున్నారు. నాచారం మల్లాపూర్ నాచారంఉప్పల్ ప్రాంతంలోనే దాదాపు 200 పైగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ ఉన్నాయంటే పరిస్థితి ఏమైపోయిందో ఎట్టా అర్థమవుతుంది. హోటల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో శుభ్రత నాణ్యత పరిశీలించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే వలనే వీళ్ళ ఆగడాలకు హద్దు అదుపు లేదంటూ మరికొందరు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు స్పందించి నాణ్యత లేని ఆహారం సప్లై హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మైక్రో ఫైనాన్స్ తో దోచేస్తున్నారు

ఖమ్మం, సెప్టెంబర్ 5, :పినపాక నియోజక వర్గం పా రిశ్రా మికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాం తం ఇక్కడ పలుపరిశ్రమలు, సింగరేణి సంస్థ లున్నాయి. వేలాది మంది పేదలు ఆయా పరిశ్రమలలోకి పనులకు వెళ్తుంటారు. పేద, దిగువ మధ్య తరగతి, ఆదివాసి జనాభా గ ణనీయంగా ఉన్న ఏజెన్సీ ప్రాంత గ్రామాల పై మైక్రో ఫైనాన్స్ సంస్థలు గురి పెట్టాయి. పదేళ్ల క్రితం పేద కుటుంబాలను చిన్నా భి న్నం చేసిన సంస్థలు ఇటీవల కాలంలో తిరిగి మళ్లీ చాపకింద నీరులా తమ వ్యాపార కార్యక్రమాలనుమొదలు పెట్టాయి. దీంతో గ్రా మాల్లో మళ్లీ మైక్రో ఫైనాన్స్ (సూక్ష్మ వడ్డీ వ్యాపారం) పడగ విప్పుతూ అధిక వడ్డీలతో పేదలపై బుస కొడుతున్నాయి. అమాయక పేద ప్రజల అవసరాలే ఆసరాగా అధిక వడ్డీలకు రుణాలిచ్చి వారి నడ్డి విరుస్తున్నాయి. పోట పోటీగాపొగా.. అడ్డగోలు వసూళ్లు చేస్తున్నారు. స్పందన, కీర్తన,అన్నపూర్ణ ,బంధన్, ముథూట్, బజాజ్, పిన్ కే ర్, ఐఐ ఎఫ్ఎల్ ఇలా పేర్లు వేరై నా మైక్రో ఫైనాన్స్ వ్యాపారమే వారి లక్ష్యం. పదుల సంఖ్యలో గ్రామా లలో కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని పాగా వేశాయి. అవి రూ.8 వేల నుంచి రూ .50 వేల వరకు మహిళలకు రుణాలు ఇస్తున్నాయి. పేద, మధ్య తరగతి జనాలే టార్గెట్ గా చేసి, ఐదు నుంచి పది మంది.సభ్యులతో గ్రూపులు ఏర్పాటు చేసి ఎలాంటి షూరిటీ లేకుండానే ఆధార్,పాన్ కార్డుల తోనే లోన్లు ఇస్తూనే దగాకు తెరలేపుతున్నాయి. ఒక సభ్యురాలికి రూ.50 వేలు అప్పు ఇచ్చే సమయంలోనే ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్,ఇన్సూరెన్స్ పేర్లు చెప్పి రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు కోత పెడుతున్నాయి. అవసరాన్ని బట్టి వందకు రూ.3 నుంచి రూ.5 చొప్పున వడ్డీవసూలు చేస్తున్నాయి. కిస్తీ లేటైతే రోజుకు రూ. వంద చొప్పున ఫైన్ వసూలు చే స్తున్నాయి. దీంతో పేదలు వాటిని ఆశ్రయించి అధిక వడ్డీలకు బలవుతున్నారు.కొన్ని మైక్రో ఫైనాన్స్ సంస్థలు అ మాయక మహిళలకు రుణాలు ఇచ్చి వారి నుంచి వాయిదాల రూపంలో వడ్డీ డబ్బులనుఅధికంగా వసూలుచేస్తున్నాయి. ఒకటి, రెండు రోజులు వడ్డీ చెల్లింపులు ఆలస్యమైతే పెద్ద మొత్తం లో జరిమానాలు విధిస్తూ వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నాయి. అధిక వడ్డీపై మహిళలు ప్రశ్నిస్తే సంస్థల ప్రతి నిధులు దురుసుగా ప్రవర్తిస్తు, మహిళలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రుణాలు తీసుకున్న వారితో పాటు గ్యారెంటీగా ఉన్న వారిని వేధింపులకు గురి చేయడంతో కొంత మంది వీరి ఆగడాలు భరించలేక గ్రామాలను వదిలి వెళ్లిన సంఘటనలువెలుగు చూస్తున్నాయి. కొడుకు చదువు.. కూతురి విదేశీ విద్య.. లేక పెళ్లి ఇంకా ఆసుపత్రి ఖర్చులు.. లేదా పెట్టుబడులు అవసరం ఏదైనా ఆదుకోడానికి మేమున్నా మంటూ అండగా నిలుస్తారు. అవసరం ఎంతైనా సాయం చేస్తారు. వారం వారం చెల్లించాలంటూ సున్నితంగా చెబుతారు. వారి వలలో పడితే ఇక అంతే సంగతులు.. చెల్లింపు ల్లో ఏమైనా తేడా జరిగిందా పరువు గోవిందా.. కుటుంబం పరువు నిండా గంగలోకలిసిపోయినట్టే. ఇలా పరు వుకు భయపడి మళ్లీ వాళ్లదగ్గరే ఇంకొంచం పెద్ద మొత్తంలో వడ్డీకి తీసుకుని ఆ అప్పును తీర్చడానికి కొత్త అప్పు చేస్తూ , వాటికి వడ్డీలు ఆపైన చక్రవడ్డీలు అపరాధ రుసుంలుచెల్లిస్తూ చివరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. సిబ్బంది వసూళ్ల కోసం తమ ప్రాంతాల్లోకి వస్తున్నారంటే నే రుణాలు తీసుకున్నవారు వణికిపోతు న్నారు. ఇక్కడి గిరిజనంలో ఉన్న అమాయ కత్వాన్ని ఆసరా చేసుకుని తక్కువ వడ్డీ పేరిట అప్పులు అంటగట్టడం, ఆనక చెల్లించలేక సతమతమౌతున్న పరిస్థితుల్లో గ్రూపు లో ఉన్న ఇతరుల నుంచి వత్తిడి పెట్టడం.. పరువు తీస్తా మంటూ బెదిరింపులకు పాల్పడడం షరా మామూలుగా మారింది. గతం లో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ప్రభుత్వం నిషేధం విధించి నప్ప టికీ.. మారిన పరిస్థితుల్లో సరళీ కరణ ముసుగులో మళ్లీ సూక్ష్మ రుణ సంస్థల వసూళ్ల పర్వం కొనసాగుతునే ఉంది. ఉన్నఫళం గా అప్పు ఇస్తుండ డమేసమాన్యులు వీరి పాలి ట పడి బలై పోవడానికి మార్గంగాఉంది. ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులులేకుండానే కోట్ల రూపాయల లావాదేవీలు జరుపుతూ స్థానికంగా గ్రామాల్లో బోర్డులు పెట్టి మరీ తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండడం గమనార్హం.

## పేదలపై భారం పడకుండా జీఎస్టీని తగ్గించిన ప్రధాని నరేంద్రమోదీ

## -మంథనిలో మోడీ చిత్రపటానికి బిజెపి నాయకుల పాలాభిషేకం



మంథని పేదలపై భారం పడకుండా నరేంద్రమోదీ జీఎస్టీని తగ్గించారని దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందని మంథని బిజెపి నాయకులు అన్నారు.శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పట్టణ బిజెపి నాయకులు మంథని నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్త నిర్ణయం మేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన దేశ పేద ప్రజల నిత్యవసర వస్తువులపై 28 శాతం నుంచి జీరో పర్సెంట్ వరకు వస్తువులపై జిఎస్టి తగ్గించి చరిత్రలో నిలిచారన్నారు. దేశ ప్రజలు సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. పేద ప్రజలపై జిఎస్టి సుంకాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మంథని నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పేద ప్రజలపై వివిధ టాక్స్ ల పేరుతో ప్రజలను పట్టి పీడిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంలోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్ఫూర్తిగా తీసుకొని పేదలకు మరింత చౌకగా నిత్యవసర వస్తువులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మంథని పట్టణ అధ్యక్షులు సబ్బని సంతోష్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, నాంపల్లి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, రేపాక శంకర్, ఎడ్ల సాగర్, బూడిద తిరుపతి, గుడ్ల గురువేష్, నారమల్ల కృష్ణ, వేల్పుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం లాంటిది

## కవిత ఆరోపణలు ఆమెకు వదిలేస్తున్నా హరీష్ రావు



హైదరాబాద్ మాజీ మంత్రి హరీష్ రావు లండన్ నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ చేరుకున్నారు.అక్కడ మీడియాతో హరీష్ రావు మాట్లాడుతూ గంత కొంతకాలంగా ప్రతిపక్ష పార్టీలు నాపై ఆరోపణలు వారికి విజ్ఞప్తి అని అన్నారు. 20 సంవత్సరాళ్ల రాజకీయ జీవితం తెలంగాణ ప్రజాలకు తెరచిన పుస్తకం లాంటిది. తాను పై రాజకీయ పార్టీలు చేస్తున్న వాక్యాలు కవిత కూడ చేస్తున్నారు, వారు వాఖ్యాలు ఎందుకు చేస్తున్నారో, వారికే వదిలేస్తునాము. కెసిఆర్ పరిపాలనలో పది సంవత్సరాలు పార్టీ కోసం క్రమశిక్షణగా రాష్ట్రం అభివృద్ధిలో ప్రజల కోసం ఆరాటపడిన వ్యక్తిని ప్రజలకే తెలుసు. ఈరోజు రాష్ట్రంలో ఎరువులు దొరకక రైతులు రోడ్డు ఎక్కుతున్నారు మరి కొన్ని ప్రాంతాలలో వరదలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మాకు కేసీఆర్ కి ఎంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ద్రోహుల చేత చిక్కిందన్నారు. రు. రాబోయే రోజులలో కలిసికట్టుగా పనిచేసి ప్రజల సమస్య తీర్చడానికి అధికారంలోకి వస్తామని అన్నారు

# ఆ లడ్డూ ధర రూ 2 కోట్ల 32 లక్షలు

రంగారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాలో గేటెడ్ కమ్యూనిటీ గణపతి లడ్డూ రికార్డు స్థాయి ధర పలికింది.. గతంలో ఎన్నడూ లేని విధంగా.. గణపతి లడ్డూ రూ. 2 కోటి 32 లక్షలు పలికింది.. ఈ లడ్డూను ఆర్.వి దియా చారిటేబుల్ ట్రస్ట్ సభ్యులు కైవసం చేసుకున్నారు. గతంలో కూడా ఇక్కడ గణపతి లడ్డూ రికార్డు ధర పలికిన సంగతి తెలిసిందే. గతేడాది ఇక్కడ గణపతి లడ్డూ రూ. కోటి 87 లక్షలు పలికింది. అయితే ఈసారి మాత్రం అంతకు ఎక్కువగా ధర పలకడం గమనార్హం. 2023 లోని రూ. కోటి 26 లక్షలు, 2022 లో కూడా ఇక్కడ గణపతి లడ్డూ రూ. 60.80 లక్షలు పలికిందని రిచ్మండ్ విల్లా సభ్యులు చెబుతున్నారు. ఆర్.వి దియా చారిట్రబుల్ కు చెందిన పలు కుటుంబాలు కలిసి ఈ లడ్డును కైవసం చేసుకున్నట్లుగా విల్లా సభ్యులు తెలిపారు. కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో ఈ సంవత్సరం లడ్డు కైవసం చేసుకున్న చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ లడ్డు ప్రసాదాన్ని నిరుపేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనాధాశ్రమాలలో వినాయక చవితి లడ్డు తినాలని నిరుపేద ప్రజలకు పేద విద్యార్థులకు చాలామందికి ఉంటుందని కానీ వినాయకుని ప్రసాదమైన లడ్డును తినలేక పోతున్నారని అలాంటి వారికి లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ డబ్బులను నిరుపేదల కుటుంబాల, అనాథుల, స్కూల్ లో పాఠ్య పుస్తకాల కోసం ఉపయోగిస్తామని అన్నారు..

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఢీకొట్టిన బస్సు

కుత్బుల్లాపూర్.. జీడిమెట్ల బస్ డిపో వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దాంతో తెలంగాణ తల్లి విగ్రహం పూర్తిగా ధ్వంసం అయింది. గద్దెపై రెండు 2కాళ్లు మాత్రమే మిగిలాయి. విరిగిన తెలంగాణ తల్లి విగ్రహానికి జిహెచ్ఎంసి సిబ్బంది ఓ బ్యానర్ చుట్టి పక్కన పడేసారు. జీడిమెట్ల పోలీసుల అదుపులో ట్రావెల్ బస్సు ఓనర్ వున్నాడు. యాక్సిడెంట్ తర్వాత డ్రైవర్ బస్సుతో పాటు తప్పించుకుని విజయవాడకు పారిపోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు.

## రంగధాముని చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్ కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు వినాయక నిమజ్జనాలు జరుగుతున్న రంగధాముని చెరువును పరిశీలించారు. నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ గుడి కి చేరుతున్న సందర్భంగా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు నిమజ్జనం అయిన వినాయకుల తొలగింపు తో పాటు వ్యర్థాలను తీసివేస్తున్న జిహెచ్ఎంసి సిబ్బందిని ప్రశంసించారు. ఈరోజు సుమారు 5 వేలకు పైగా వినాయక నిమజ్జలాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా ముగిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు

## ఎంపి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు

విజయవాడ లిక్కర్ కేసులో ఎంపీ మిథున్రెడ్డికి మధ్యంతర బెయిల్ లభించింది. విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు అనుమతి ఇచ్చింది. ఈ నెల 11న తిరిగి సరెండర్ కావాలని ఆదేశం ఇచ్చింది. అయన రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా వున్నారు.

# ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం



విశాఖపట్నం విశాఖలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. పర్యాటకశాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖ నగరంలోని వివిధ హోటళ్ల భాగస్వామ్యంతో మూడు రోజులపాటు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. స్టార్ హోటళ్ల నుంచి సాధారణ హోటళ్ల వరకు అందరూ ఇందులో పాల్గొని వివిధ ఫుడ్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ ఫుడ్ ఫెస్టివల్కు సుమారు 38,000 మంది వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.భారీ సంఖ్యలో నగరవాసులు ఈ ఫుడ్ ఫెస్టివల్కు తరలివచ్చి వివిధ రకాల వంటల రుచులను ఆస్వాదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీభరత్, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెయిన్ కోర్సు ఆహార పదార్థాల తయారీలో డాల్ఫిన్ హోటల్స్ మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను విశేషంగా అలరించాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ వైజాగ్లో ప్రజలకు ఉపయోగపడే ఏ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినా విజయవంతమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఇంత భారీ ఎత్తున విశాఖలో ఫుడ్ ఫెస్టివల్ను నిర్వహించుకుని దాదాపు 6 సంవత్సరాలు కావొస్తోందని, భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో కార్యక్రమాలను విశాఖను వేదికగా చేసుకుని నిర్వహించనున్నాం పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు.ఆంధ్ర, విదేశీ రుచులను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పాకశాస్త్ర నిపుణులను ప్రశంసించారు. కార్యక్రమంలో ఓ యువతి మంటలతో చేసిన నృత్య విన్యాసాలు చూపరులను అబ్బురపరిచాయి.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు రావి నారాయణ రెడ్డి

## -నేడు ఆయన వర్ధంతి




తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటానికి సారథ్యం వహించి, నిజాం రాచరికాన్ని తుదముట్టించడానికి ఉప్పెనలా పైకెగసి, గుండెను కాగడాగా వెలిగించి, రైతాంగ గెరిల్లా సైనికులకు తెలంగాణ వెలుగు దారి చూపించి, విజయఢంకా మ్రోగించి, పల్లెపల్లెలో రైతాంగ పోరాటాన్ని పెను తుపాను లా హోరెత్తించిన విప్లవవీరుడు రావి నారాయణ రెడ్డి.రావి నారాయణరెడ్డి ప్రముఖ స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, నిజాం పాలన వ్యతిరేక విమోచనోద్యమకారుడు మరియు రాజకీయ నాయకుడు. జూన్ 4, 1908న భూస్వామ్య కుటుంబంలో నల్గొండ జిల్లా భువనగిరి మండలం బొల్లేపల్లిలో జన్మించారు. ప్రాథమిక విద్య బొల్లేపల్లి, భువనగిరిలలో చదివారు. ఆ తర్వాత హైదరాబాదులోని రెడ్డి హాస్టల్ లో ఉండి హైస్కూలు పూర్తిచేశారు. చాదర్ ఘాట్ హైస్కూలులో ఎస్సెస్సెల్సీ, నిజాం కళాశాలలో ఇంటర్మీడియట్ అభ్యసించారు.విద్యార్థి దశలోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. కాకినాడ వెళ్ళి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. గాంధీ సిద్ధాంతాలకు ఆకర్శితుడై స్వగ్రామం బొల్లేపల్లిలో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. 1933లో హైదరాబాదులో ఏర్పాటైన హరిజన్ సేవా సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు. తొలినాళ్ళలో ఆర్యసమాజ్ ప్రభావానికి లోనైననూ చివరకు సోవియట్ రష్యా పురోభివృద్ధికి ఆకర్షితుడై కమ్యూనిష్టుగా మారినారు. 1934లో పోచంపల్లిలో సీతాదేవితో వివాహం జరిగింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఈమె కూడా పాల్గొన్నది.1941లో చిలకూరులో జరిగిన ఆంధ్రమహాసభకు, 1944లో భువనగిరి ఆంధ్రమహాసభకు, 1945లో ఖమ్మంలో జరిగిన సమావేశానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1944లో రావి అధ్యక్షత వహించిన భువనగిరి ఆంధ్రమహాసభలో అతివాద, మితవాద వర్గాల అభిప్రాయ భేదాల కారణంగా రెండుగా చీలిపోయింది. కమ్యూనిష్టు అధీనంలోకి వచ్చిన దానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. 1946-51 కాలంలో తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటంలో 4 వేల గ్రామాలకు చెందిన లక్షలాది ప్రజలు పాల్గొన్నారు. ఈ పోరాటం ఫలితంగా 10లక్షల ఎకలారల భూమి పేదరైతులకు దక్కింది. 1952లో తొలి సార్వత్రిక ఎన్నికలలో రావి నారాయణరెడ్డి భువనగిరి నుంచి లోకసభకు పోటీచేసి దేశంలోనే అధికంగా (నెహ్రూ కంటె) మెజారిటీ సాధించారు. 1957, 1962లలో భువనగిరి నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు. 1957లో శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. రావి నారాయణ రెడ్డి 1967లో స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి విరమణ పొందారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. వందకుపైగా పాఠశాలలు, వసతి గృహాలు నిర్మించారు. భూమి లేని నిరుపేదలకు తన 200 ఎకరాల సొంత భూమిని దానం చేశారు. పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు బీబీనగర్ – నడికుడి మార్గం కోసం పోరాడారు. బొల్లేపల్లి పరిధిలోని నాగిరెడ్డిపల్లి రైల్వేస్టేషన్ కు ఉచితంగా స్థలాన్ని ఇచ్చారు. ఈ స్టేషన్ కు రావినారాయణరెడ్డి రైల్వేస్టేషన్ గా నామకరణం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా అమలులోకి రాలేదు. 1978లో ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి కళాప్రపూర్ణ బిరుదును అప్పటి గవర్నర్ శారదా ముఖర్జీ చేతుల మీదుగా అందుకున్నారు. 1991 సెప్టెంబరు 7న మరణించారు. మరణానంతరం 1992లో భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు ప్రకటించింది.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా

## దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం ప్రజలు సిద్ధమవ్వాలి



పొన్నూరు, అమెరికా టారిఫ్ పెంపుపై గుంటూరు జిల్లా వామపక్షాల పిలుపు లో భాగంగా శనివారం పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, పొన్నూరు పట్టణ సిపిఐ కార్యదర్శి ఆరేటి రామారావు లు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50%కు పెంచిన నిర్ణయం రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని విమర్శించారు. రొయ్యల ధరలు పడిపోవడంతో తీరప్రాంత రైతులు కష్టాల్లో ఉన్నారని, మిల్లులు, గార్మెంట్ ఫ్యాక్టరీల్లో వేలాది కార్మికులు ఉపాధి ప్రమాదంలో ఉందని, అలాగే వీసా నిబంధనల కఠినతరం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కూడా సంక్షోభంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి ఎదురు చెప్పలేని పరిస్థితి లో మన కేంద్ర ప్రభుత్వం ఉందని, అందువల్లే మనదేశంలో పండించిన ఆక్వా రంగం పత్తి ముత్యాలు వంటి సరుకు రవాణా అమెరికాకు నిలిపివేయటం జరిగిందని అన్నారు. అదే చైనా దేశ దిగుమతులపై టారీఫులు విధిస్తానని బెదిరించిన వెంటనే చైనా అధ్యక్షుడు స్పందిస్తూ మీరు ఎంత శాతం టాక్స్ మా దిగుమతులపై వేస్తే మీ దిగుమతులపై కూడా మేము అంతకు రెట్టింపు వేస్తామని బెదిరించడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంపు మిన్న కొండిపోయాడన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశ సార్వభౌమత్వ రక్షణ కోసం ప్రజలు నడుం బిగించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు షేక్ గౌస్, దేవరకొండ శ్రీనివాసు, నాగరాజు, సాంబయ్య, బాబురావు, బుచ్చిబాబు, సుబ్బయ్య, ముక్కాల రాజు, శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనోత్సవాలు భేష్...

### జిల్లా కలెక్టర్, కమిషనర్లకు అభినందనలు

### శానిటేషన్ సిబ్బంది నుండి కరెంట్ సిబ్బంది వరకు అంతా బాగా పనిచేశారు


### ప్రసాదాల వితరణ సంస్థల సేవలు అభినందనీయం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరుపేరునా క్రుతజ&ఋతలు తెలిపారు. ముఖ్యంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాల నిర్వహణకు పాటుపడిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సహా పోలీస్, మున్సిపల్, శానిటేషన్, విద్యుత్, ఆర్ అండ్ బి, ఫిషరీస్ సహా అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులంతా ఒకే వేదికపై వచ్చి ధార్మిక వాతావరణంలో నిమజ్జనోత్సవాలను జరుపుకోడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా కౌంటర్లు ఓపెన్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రసాదాల వితరణ, మంచి నీళ్ల కౌంటర్లను ఏర్పాటు చేసి సేవ చేసిన వివిధ సంస్థలు, వ్యాపారులు, సంఘాలు, ధార్మిక సంస్థలకు అభినందనలు తెలియజేశారు. హిందూ ఐక్యతకు, ప్రశాంత వాతావరణంలో హిందువులంతా ఏకమై పండుగల ఉత్సవాల నిర్వహించడంలో కరీంనగర్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందన్నారు.

## ఇంద్రకీలాద్రి దుర్గమ్మ ఆలయం మూసివేత





ఆదివారం ఏర్పడనున్న చంద్రగ్రహణం కారణంగా ఇంద్రకీలాద్రి ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయాధికారులు ప్రకటించారు. మధ్యాహ్నం 3:30 గంటల నుంచి 'కవాట బంధనం' చేయనున్నట్లు తెలిపారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున ఆలయ పునఃప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఉదయం 8:30 వరకు ఆలయ శుద్ధి, స్నపనాభిషేకం, అర్చన వంటి పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు...

## బి ఎస్ పి రాజకీయ శిక్షణ తరగతులు

నరసరావుపేట, పల్నాడు జిల్లా పట్టణ కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ క్యాడర్ క్యాంపు పల్నాడు జిల్లా అధ్యక్షులు బుదాల బాబురావుఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా, బి ఎస్ పి స్టేట్‌సెంట్రల్‌కోఆర్డినేటర్‌లక్కెపోగు వందనకుమార్ పాల్గొని రాజకీయ శిక్షణా తరగుతులు నిర్వహిం చారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యా వంతులు పాల్గొన్నారు.

## రేపటి వరకు ప్రజలు సహకరించాలి: డీజీపీ

ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయినట్లు డీజీపీ జితేందర్ తెలిపారు. బాలాపూర్ గణపతి శోభాయాత్ర ప్రారంభమైందని, నాలుగు గంటలోపు నిమజ్జనం పూర్తవుతుందని వెల్లడించారు. రేపటి వరకు నిమజ్జనాలు కొనసాగుతాయని, ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు.

# నదిలో దూకి యువతి ఆత్మహత్య

అనకాపల్లి ఉమ్మలాడ శారద బ్రిడ్జి పై నుంచి నదిలో దూకి యువతి ఆత్మహత్య చేసుకుంది. పట్టణ పోలీసులు యువతి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నది ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మృతదేహం వెలికితీత కష్టసాధ్యంగా మారింది. మృతురాలు అనకాపల్లి గవరపాలెం కి చెందిన బుద్ధ భూలోక నాయుడు రెండవ కుమార్తె కీర్తిగా గుర్తించారు. కుటుంబ తగాదాల నేపథ్యంలో యువతి ఆత్మహత్య చేసుకున్నట్లుగా సమాచారం. మృతి చెందిన కీర్తి కరూర్ వైశ్యా బ్యాంక్ లో ఉద్యోగం చేస్తుంది..

# హైదరాబాద్‌లో డ్రగ్స్ డెన్ .

### 12వేల కోట్ల మాదక ద్రవ్యాలు స్వాధీనం .

### . మహారాష్ట్రలో తీగ లాగితే.. హైదరాబాదులో బయటపడ్డ డ్రగ్స్ డొంక

హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ తయారీ కేంద్రం గుట్టురట్టయ్యింది. మేడ్చల్ జిల్లాలో శనివారం మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ ఆపరేషన్ నిర్వహించింది. మహారాష్ట్రలో తీగ లాగితే.. హైదరాబాద్ లో డ్రగ్స్ డొంక బయటపడింది. హహారాష్ట్ర క్రైమ్ బ్రాంబ్ దాడిలో పెద్దఎత్తున డ్రగ్స్ తయారుచేస్తున్నట్టు గుర్తించారు. మేడ్చల్ జిల్లా పరిధి చర్లపల్లిలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ఈ దాడుల్లో రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమయ్యాయి. 32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. 13 మందిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఈసారి రికార్డు ధర పలికిన అత్తాపూర్ గణేష్ లడ్డు



.అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం ఈసారి రికార్డు ధర పలికింది.. లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్. అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హోరాహోరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.12 లక్షల 51000 రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.

### కొలిమిగుండ్లలో ప్రభుత్వ భవనము కేటాయించాలి...

### సింగల్ విండో అధ్యక్షుడు అంబటి వివేకానంద రెడ్డి..



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం సరిగ్గా లేనందున పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ భవనమును కేటాయించాలని సింగల్ విండో అధ్యక్షుడు అంబటి వివేకానంద రెడ్డి, సొసైటీ సభ్యులు, సీఈఓ కేశవ కలిసి వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వారు శనివారం నాడు ఎంపీడీవో ప్రసాద్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల సింగల్ విండో అధ్యక్షుడు అంబటి వివేకానంద రెడ్డి, సీఈఓ కేశవ, కోటపాడు శివరామిరెడ్డి, కొండారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ,విష్ణు ఇంకా తదితర నాయకులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి: మల్లేష్ కుమార్ సి.బెళగల్



రాబోయే కాలంలో ప్రతి ఒక్క రైతు తప్పకుండా నానో యూరియా, నానో డీఏపీలను వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. శనివారం సి.బెళగల్ మండలం కేంద్రంలోని రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు నానో యూరియా మరియు నానో డీఏపీ వాడకాన్ని గురించి వివరించారు. రాబోయే కాలంలో ప్రతి రైతు తప్పకుండా నానో యూరియా, డిఏపీల మరియు ఇతర ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు. అనంతరం జిల్లా వనరుల కేంద్రం, మండల వ్యవసాయ అధికారి వెంకట రంగా రెడ్డి మాట్లాడుతూపత్తి పంటలో గులాబీ పురుగు నివారణకు తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు తెలిపారు. ఎండాకాలంలో లోతు దుక్కులు చేసుకోనుట ద్వారా కోశస్థ దశల నుంచి పురుగును నాశనం చేసుకోవచ్చని, పొలం చుట్టూ తుత్తర బెండ, ఉమ్మెత్త లాంటి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. సేంద్రియ ఎరువులు, నత్రజని ఎరువుల సమతుల్యతను పాటించి, గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో విధ్వంసకరమైన కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ఎకరానికి ఒక దీప ఎరని ఏర్పాటు చేసుకోవాలని, ఒక ఎకరమునకు ఐదు నుంచి ఆరు లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకొని రెక్కల పురుగు ఉనికిని గమనించాలని తెలిపారు. ఎర్ర పంటలూగా ఆముదం, బంతి మొదలైనవి పొలం చుట్టూ నాటుకోవాలని తెలిపారు. అనంతరం కత్తెర పురుగు ఎక్కువగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన నివారణ చర్యలను రైతులకు వివరించారు. అనంతరం రైతులకు వ్యవసాయ అధికారులు పలు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఆసిఫ్, ఎంపీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు పెద్దరాజు, నరసింహారెడ్డి, రామాంజనేయులు, మిన్నెల, తదితరులు పాల్గొన్నారు.

# అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శాస్త్రోక్తంగా చక్రస్నానం



తిరుమలలో అనంత పద్మనాభవ్రతం సందర్భంగా శనివారం ఉదయం శ్రీవారి పుష్కరిణిలో శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు.అనంత పద్మనాభ వ్రతాన్ని ప్రతి ఏటా తిరుమలలో భాద్రపద శుక్ల చతుర్దశి నాడు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఉదయం పూజలు చేసిన తరువాత శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి శ్రీ వరాహస్వామి ఆలయం చెంత ఉన్న స్వామి పుష్కరిణిలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేపట్టారు. అనంతరం చక్రస్నానం నిర్వహించారు.శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, అనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

## సెప్టెంబరు 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ రైతు పోరు

విజయవాడ ఈ నెల 9 న రాష్ట్రవ్యాప్తంగా వైకాపా రైతు పోరు నిర్వహించనున్నది. యూరియా, ఎరువులు దొరక్క రాష్ట్ర వ్యాప్తంగా క్యూ లైన్లలో అల్లాడుతున్న అన్నదాతలు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంపై వైయస్ఆర్సీపీ రైతు పోరు జరుపుతారు. యథేచ్ఛగా యూరియాని బ్లాక్ మార్కెట్కి తరలించి అధిక ధరలకి అమ్ముకుంటున్నారని రైతులతో సెప్టెంబరు 9న రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ ఉద్యమం చేపట్టనుంది.

# బైపాస్ రోడ్డునువ్యతిరేకిస్తూ 26 మంది రైతులు హైకోర్టులో న్యాయపోరాటం కేసు నెంబర్ 10942.




బ్రహ్మంగారిమఠం మైదుకూరు టు తాటిచెర్ల 167టబీ రోడ్డు వెడల్పులో భాగంగా వనిపెంట గ్రామంలో వెళ్లే ప్రధాన రోడ్డుకాదని కేవలం 100 మీటర్ల దూరంలో రైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టి బైపాస్ రోడ్డు పేరుతో నేషనల్ హైవే, రెవెన్యూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ26 మంది వనిపెంట గ్రామ రైతులు రాష్ట్ర హైకోర్టులో న్యాయపోరాటం చేస్తూ ఏప్రిల్ నెల25వ తేదీ 2025 సంవత్సరం రైతులు వేసిన కేసురిజిస్ట్రేషన్ జరిగింది. కేస్ నెంబర్ 10942గా జరిగినదని కడప జిల్లా బార్అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది బొగ్గుల గుర్రప్ప నాయుడు, రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు వి.వి. రమణ ఈరోజు రైతులతో కలిసి కడపలో మీడియాకు ఈరోజు తెలియజేయడం జరిగింది. పై ఇ రువురు మాట్లాడుతూ మొదట గ్రామంలో సర్వే చేసి మార్కు వేసిన నేషనల్ హైవే అధికారులు గ్రామంలో ఎవరు అభ్యంతర లేకపోయినా ప్రధాన రోడ్డుకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బైపాస్ పేరుతోరైతు కుటుంబాల ఉపాధిమీద దెబ్బ కొట్టే నిర్ణయాన్ని తీసుకున్న నేషనల్ హైవే ,రెవెన్యూ అధికారులపై న్యాయపోరాటం చేస్తామని న్యాయస్థానాన్ని కాదని బలవంతంగారైతుల పొలాల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా రైతు సేవా సమితి, గ్రామ ప్రజలు, న్యాయవాదులు కలసి ఎదురొడ్డి నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరుమార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వనిపెంట గ్రామ రైతు కటారి వీరన్న, రైతులు కామిశెట్టి శివ. భూమిరెడ్డి శ్రీనివాసులు, రైతు సేవ సమితి మైదుకూరు పట్టణ అధ్యక్షుడుకాన గూడూరు.రామ్మోహన్ పాల్గొన్నారు.

# రైతుల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు... రైతన్నకు బాసటగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ..... మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష




కడప (బ్రహ్మంగారిమఠం) కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ బాషా కార్యాలయంలో, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సమ్మటూరు ప్రసాద్ రెడ్డి రైతు విభాగం నగర అధ్యక్షులు రూప అశోక రెడ్డిలు పాల్గొన్నారు.మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా గారు మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూపుతోంది. అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా ఒక్క వ్యవసాయ పథకం కూడా అమలు కాలేదు. ప్రభుత్వం కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతోంది."ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా ఎరువుల కొరత, ప్రభుత్వ నిబంధనలు, వ్యవసాయ పథకాల్లో ఆలస్యం వంటి అంశాలపై నేతలు తీవ్ర విమర్శలు చేశారు.రైతులకు అండగా: నిరసన ర్యాలీ సెప్టెంబర్ 9వతేదీ 2025 ఉదయం 9:30 గంటలకు వైఎస్ఆర్ జిల్లా కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకుర్యాలీ గా వెళ్లి రైతు సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తామని తెలిపారు. 9వ తేదీ జరిగే కార్యక్రమంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగవైకల్యం చెందిన మహిళకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సీఐ విజయలక్ష్మి







బ్రహ్మంగారిమఠం కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని మల్లిరెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన యాదవ కులానికి చెందిన లక్ష్మీదేవి, వయస్సు 50సం//లు,. ఈమెకు కాలికి చిన్న దెబ్బతగిలి, బొబ్బలు వచ్చి, షుగర్ వల్ల , ఆ గాయానికి పురుగులు పడటం వలన , కాలు బాగా చెడిపోయింది. అందువల్ల డాక్టర్ కాలు క్రింది భాగాన్ని తొలగించారు. ఈమెకు తల్లిదండ్రులు, భర్త ఏ పిల్లలు ఎవ్వరూ లేరు. అందువల్ల ఆర్థిక ఇబ్బందుల వల్ల మందులకు మరియు పూట గడవడానికి కష్టంగా ఉండడంతో గ్రామస్తులు ఫోన్ ద్వారా సిఐ జయలక్ష్మి కి సమాచారం ఇవ్వడంతో సిఐ విజయలక్ష్మి మానవ దృక్పథంతో మానవసేవే మాధవ సేవ గా భావించి రు.4000/నగదు, ఒక వెయ్యి రూపాయలు వంటసరుకులు వారి తండ్రి లెక్కల సిద్దారెడ్డి చేతుల మీదుగా లక్ష్మీదేవి ఇంటిదగ్గర అందించడం జరిగినది. నిజంగా అవసరం ఉండి, ఎవరైనా సాయం చేస్తారా... అని ఎదురుచూస్తున్న వారికి నాకు చేతనైనంత సహాయం చేస్తాను అని ఆమె తెలిపారు

# ఫుల్ సెక్యూరిటీతో తాడిపత్రిలోకి పెద్దారెడ్డి ఎంట్రీ

అనంతపురం సెప్టెంబర్ 6, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎట్టకేలకు తాడిపత్రిలో అడుగు పెట్టారు. కొంత కాలంగా ఆయన తాడిపత్రిలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నా.. జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గం దాడులు చేస్తుందన్న కారణంగా పోలీసులు ఎప్పటికప్పుడు ఆపుతూ వస్తున్నారు. శాంతిభద్రతల సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఓ సారి హైకోర్టు అనుమతి ఇచ్చినప్పటికీ ఆయన అడుగుపెట్టలేకపోయారు. తర్వాత హైకోర్టు కూడా అనుమతి నిరాకరించింది. దాంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి అనుమతి తెచ్చుకున్నారు. భద్రత ఖర్చు తానే పెట్టుకుంటానని సుప్రీంకోర్టుకు భరోసా ఇచ్చారు. దాంతో మూడు వందల మంది పోలీసుల భద్రతకు ఆయన ఖర్చులు చెల్లించి.. తాడిపత్రిలోకి అడుగుపెట్టారు. తాడిపత్రి రాజకీయ చరిత్రలో వైసీపీ, తెలుగుదేశం పార్టీ మధ్య తీవ్ర ఘర్షణలు సర్వసాధారణంగా మారాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి వర్గంతో పెద్దారెడ్డి వర్గం మధ్య హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో శాంతిభద్రతల సమస్యలు రేగే అవకాశం ఉందని భావించిన పోలీసులు, పెద్దారెడ్డి తాడిపత్రి ప్రవేశాన్ని అనేకసార్లు అడ్డుకున్నారు. జేసీ వర్గం నుంచి దాడులు జరిగే ప్రమాదం ఉందన్న కారణంతో పోలీసులు అనుమతి నిరాకరించారు.పోలీసులు అడ్డుకుంటున్నారని పెద్దారెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. మొదట సింగిల్ బెంచ్ అనుమతి ఇచ్చినప్పటికీ, డివిజన్ బెంచ్ ఆ ఉత్తర్వులను నిలిపివేసింది. దీంతో పెద్దారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులను నిలిపివేసి, తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. అయితే, భద్రతా ఏర్పాట్ల ఖర్చులను పెద్దారెడ్డి స్వయంగా భరించాలని కోర్టు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి పెద్దారెడ్డి కోర్టుకు భరోసా ఇచ్చారు.సుప్రీం కోర్టు ఆదేశాల అనంతరం, అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ పెద్దారెడ్డికి లేఖ రాసి, తాడిపత్రి ప్రవేశ తేదీని ఖరారు చేయాలని కోరారు. సెప్టెంబర్ 6న పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. ముందుగా తిమ్మంపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 300 మంది పోలీసుల భద్రత మధ్య పట్టణంలోకి ప్రవేశించారు. ఈ భద్రతా ఏర్పాట్ల ఖర్చులను పెద్దారెడ్డి స్వయంగా భరించారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ నిఘా, బారికేడ్లతో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక బృందాలు మోహరించబడ్డాయి. పెద్దారెడ్డి సొంత ఇంటికి చేరుకున్న సమయంలో జాబీఅఖ కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. "పంతం నెగ్గించుకున్నారు" అని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారువర్గం నుంచి ప్రతిఘటన రావచ్చని అంచనాలు ఉన్నాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి ..పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వే "అవకాశమే లేదు" అని ముందుగా ప్రకటించినప్పటికీ, సుప్రీం కోర్టు తీర్పు జాబీఅఖకు అనుకూలంగా మారింది. అయితే వీలైనంత త్వరగా తాడిపత్రి నుంచి ఆయనను బయటకు పంపేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# హైదరాబాద్ లో డ్రగ్స్ డెన్

హైదరాబాద్, సెప్టెంబర్ 6, హైదరాబాద్లో భారీ డ్రగ్స్ తయారీ కేంద్రం గుట్టురట్టయ్యింది. మేడ్చల్ జిల్లాలో శనివారం మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ స్పెషల్ ఆపరేషన్ నిర్వహించింది. మహారాష్ట్రలో తీగ లాగితే.. హైదరాబాద్ లో డ్రగ్స్ డొంక బయటపడింది. మహారాష్ట్ర క్రైమ్ బ్రాంచ్ దాడిలో పెద్దఎత్తున డ్రగ్స్ తయారుచేస్తున్నట్టు గుర్తించారు. మేడ్చల్ జిల్లా పరిధి నవ్లపల్లిలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ఈ దాడుల్లో రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ లభ్యమయ్యాయి. 32 వేల లీటర్ల రా మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. 13 మందిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు..కెమికల్ ఫ్యాక్టరీలో మాటున డ్రగ్స్ తయారు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఇక్కడ తయారైన డ్రగ్స్ దేశవ్యాప్తంగా సరఫరా అవుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు. బంగ్లాదేశ్ కి చెందిన మహిళ అరెస్ట్ తో ఈ డ్రగ్స్ గుట్టు బయటపడింది. మహారాష్ట్ర పోలీసుల దాడులతో.. తయారీదారులు, సరఫరాదారుల నెట్వర్క్ మొత్తం గుట్టురట్టయింది. ఫ్యాక్టరీలో పెద్దఎత్తున ఎండీ డ్రగ్స్ తయారీని గుర్తించారు.కాగా.. హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున డ్రగ్స్ లభించడం తెలంగాణలో కలకలం

# ఎర్రవెల్లిలో కేసీఆర్ చర్చలు హాజరైన పార్టీ ప్రతినిధులు



హైదరాబాద్, సెప్టెంబర్ 6, భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో శనివారం ఉదయం పార్టీ కీలక నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు (కేటీఆర్), మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు, మాజీ మంత్రి టి. హరీశ్ రావు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు, పార్టీ భవిష్యత్ వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో కేటీఆర్ ఉదయం నుంచి ఉండగా, లక్ష్మారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంబిపూర్ రాజు వరుసగా కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు కాస్త ఆలస్యంగా ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు. తెల్లవారుజామునే ఆయన లండన్ నుంచి హైదరాబాద్ వచ్చారు.

కవిత చేసిన ఆరోపణలపై ప్రధానంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. సంతోష్ రావుతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని మోకిలా వద్ద రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో పోచంపల్లిని కూడా ఫామ్ హౌస్ కు పిలిపించడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో కాళేశ్వరం అంశంపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోస్ కమిషన్ రిపోర్టు పై సీబీఐ విచారణ జరగనుంది. సీబీఐ డైరక్టర్ స్వయంగా హైదరాబాద్ రావడంతో సీరియస్ గా విచారణ జరుగుతుందని అనుకుంటున్నారు. ఇది పూర్తిగా కాళేశ్వరం పై జరుగుతున్న కుట్రగా రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నాయకులకు సూచిస్తున్నారు. బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృత సమావేశాలు నిర్వహించి, పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం. కవిత సొంత పార్టీ పెట్టే అవకాశాలపై కూడా చర్చించారు. కవిత పార్టీ పెడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కోంటోంది. కానీ బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాలతో సమస్యలను ఎదుర్కోటోంది. వీటికి ఎక్కువ ప్రాధాన్యత రాకుండా ఉండాలంటే.. కవితను తక్కువగా టార్గెట్ చేసుకుని.. ప్రభుత్వాన్ని ఎక్కువగా విమర్శించాలన్న అభిప్రాయం వినిపించింది. ఈ సమావేశం సుదీర్ఘంగా సాగే అవకాశాలు ఉన్నాయి.

హంపి టూర్ పై చర్చోపచర్చలు

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత వ్యవహారాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కావడం, ఆ తర్వాత ఆమె పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా కొత్త మలుపులు తిరుగుతోంది. కవిత మద్దతుదారులుగా భావిస్తున్న 'కవితక్క అప్‌డేట్స్' అనే 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతా నుంచి వస్తున్న వరుస పోస్టులు పార్టీలో కలకలం రేపుతున్నాయి. తాజాగా ఆ ఖాతా నుంచి చేసిన ఓ పోస్ట్ బీఆర్ఎస్‌లో పెను దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కేటీఆర్‌కు వ్యతిరేకంగా కొందరు సీనియర్ నేతలు కుట్ర పన్నారని ఈ పోస్టులో సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేత పార్టీ ఇస్తున్నారనే నెపంతో కొందరు ఎమ్మెల్యేలను హంపికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అక్కడ వారు పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని ఆ పోస్టులో వెల్లడించారు."కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు కాబట్టి కేటీఆర్‌ను సీఎం చేస్తే మేం ఒప్పుకోం.

ఈ పార్టీకి ఓనర్లం మేమే" అంటూ ఆ సమావేశంలో నేతలు వ్యాఖ్యానించినట్లు ఆరోపించారు. అంతటితో ఆగకుండా, పార్టీకి, కేసీఆర్‌కు వ్యతిరేకంగా వారు పాటలు కూడా పాడారని ఆ పోస్టులో పేర్కొనడం గమనార్హం. నేరుగా ఎవరి పేర్లనూ ప్రస్తావించకుండా 'హంపిలో కమలాన్ని మొలకెత్తించాలని అనుకున్న కారు ఓనర్లు' అనే క్యాప్షన్ తో ఈ ఆరోపణలు చేశారు. ఇటీవల కవిత తన రాజీనామా సందర్భంగా ఎమ్మెల్యేల హంపీ టూర్ గురించి ప్రస్తావిస్తూ హరీశ్‌రావుపై పరోక్షంగా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వరుస లీకుల వెనుక ఎవరున్నారు, ఈ ఆరోపణల్లో నిజానిజాలెంత అనే దానిపై బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

## మిథున్ రెడ్డికి మధ్యంతర బెయిల్

విజయవాడ సెప్టెంబర్ 6, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఆయన ఎ-4 నిందితుడిగా ఉన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ కావాలని ఆయన ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు పదకొండో తేదీ వరకూ మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. తొమ్మిదో తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయనున్నారు. పదకొండో తేదీ సాయంత్రం5 గంటలకు మళ్లీ జైల్లో సరెండర్ కావాల్సి ఉంది. యాభై వేల ష్యూరిటీ, ఇద్దరు పూచికత్తులు సమర్పించాలని ఏసీబీ కోర్టు ఆదేశించింది. 2019-2024 మధ్య జుఖీఅఖ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) ఆరోపిస్తోంది. సిట్ రిమాండ్ రిపోర్టు ప్రకారం, ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజ్ కసిరెడ్డి) నాయకత్వంలో నెలకు రూ.50-60 కోట్ల ముడుపులు వసూలు చేశారు. ఈ సొమ్ము విజయసాయి రెడ్డి (ఎ-5), పీ కృష్ణమోహన్ రెడ్డి (ఎ-32), కె ధనుంజయ రెడ్డి (ఎ-31), బాలాజీ గోవిందప్ప (ఎ-33) మరియు మిథున్ రెడ్డి ద్వారా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చేరినట్లు సిట్ ఆరోపణలు చేసింది. మిథున్ రెడ్డి జులై 19, 2025న విజయవాడలో సిట్ విచారణ కోసం హాజరైన తర్వాత అరెస్టయ్యారు. ఏసీబీ కోర్టు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. సిట్ రిమాండ్ రిపోర్టులో మిథున్ రెడ్డిని "ప్రధాన కుట్రదారుడు"గా పేర్కొంది, ఆ యన ఎక్సైజ్ పాలసీలో మార్పులు, డిస్టిలరీల నుంచి లంచాల సేకరణలో కీలక పాత్ర పోషించినట్లు ఆరోపించింది. మిథున్ రెడ్డి సెప్టెంబర్ 9, 2025న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు మధ్యంతర బెయిల్ కోసం ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ఏసీబీ కోర్టు జడ్జి సెప్టెంబర్ 11, 2025 సాయంత్రం 5 గంటల వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. మిథున్ రెడ్డి తరపు న్యాయవాదులు, ఆయన ఎంపీగా రాజ్యాంగబద్ధ బాధ్యతను నిర్వర్తించేందుకు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయడం అవసరమని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, తాత్కాలిక ఉపశమనం కల్పించింది. మిథున్ రెడ్డి గతంలో ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించగా, ఏప్రిల్ 3, 2025న హైకోర్టు ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది. సిట్ సమర్పించిన సాక్ష్యాధారాలు బలంగా ఉన్నాయని, బెయిల్ మంజూరు చేయడం విచారణకు ఆటంకం కలిగిస్తుందని హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తర్వాత, జులై 18, 2025న సుప్రీం కోర్టు కూడా మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది, విచారణ కీలక దశలో ఉందని పేర్కొంది. అన్ని ప్రయత్నాలు విఫలం కావడంతో ఆయన అరెస్టు కావాల్సి వచ్చింది

## మిస్టరీ మరణాల మెలియాయిడోసిస్ బ్యాక్టీరియా

గుంటూరు సెప్టెంబర్ 6, అప్పటివరకు చలాకీగా ఉంటున్నవారు? ఒక్కసారిగా చతికలబడుతున్నారు?! ఆహ్లాదంగా పొలం పనులు చేసుకుంటూ గడిపే గట్టిమనుషులు? చిన్నపాటి జ్వరాలకే చిక్కిపోతున్నారు. ఆస్పత్రులకు వెళ్తున్నారూ? ఇంటికి శవమై తిరిగొస్తున్నారు..! ఒకవేళ ఆస్పత్రి నుంచి క్షేమంగా ఇంటికొచ్చినా? కొన్నాళ్లకే అనంత లోకాలకు వెళ్లిపోతున్నారు. ఇదీ గుంటూరుకు కూతవేటు దూరంలో ఉన్న తురకపాలెం గ్రామస్థుల పరిస్థితి?! రెండు నెలలుగా కారణం తెలియని 30 మరణాలతో దారుణమైన దుస్థితి. ఇక హెల్త్ రిపోర్టులు చూస్తే నార్మల్‌గానే ఉంటున్నాయ్. అసలేంటీ దారుణం అంటే? బొడ్రాయి మీద నేరం మోపుతున్నారు ఊరి పెద్దలు. దక్షిణ దిక్కులో ప్రతిష్టించిన గౌటు రాయి కొద్దిగా పక్కకు ఒరగడంతోనే అరిష్టం జరుగుతోందని చెబుతున్నారు. ఇటు ఇంకోరకమైన మూఢనమ్మకాలు జనాన్ని బెంబేలెత్తిస్తున్నాయి.

దుష్టశక్తులొచ్చాయ్? పొరమేరల్లో కాచుకుని కాటేస్తున్నాయన్న ప్రచారమూ కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో శాంతిపూజలు చేయాలని కొందరు? హోమం చేయాలని ఇంకొందరు? ఓ ఇలా ఒక్కటేంటి రకరకాలుగా ఆలోచనలు, ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఊరంతా నిర్మానుష్యంగా మారిపోయింది. ఆరుబయట మనిషి జాడ లేకుండా అయిపోయింది. ఇక వైద్యాధికారులు వాళ్ల పనివాళ్లు చేసుకుంటూ పోతున్నారు. ఇళ్లూ ఇళ్లూ తిరిగి ఆరా తీస్తున్నారు. సిబ్బంది టెంట్లు వేసుకుని మరీ ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. అయినా ఏం జరుగుతోందన్న మిస్టరీకి మాత్రం తెరపడలేదు. కొన్ని రకాల పరీక్షలు చేసి మెలియాయిడోసిస్ అనే బ్యాక్టీరియానే కారణమన్నా? అదీ నిజం కాదన్న విషయం తేలిపోయింది. అయితే ఇలా వారంరోజులుగా నడుస్తున్న ఈ మిస్టరీకి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఎంట్రీతో ఎండ్ కార్డ్ పడినట్లైంది. తురకపాలెంలో మంత్రి సత్యకుమార్ పర్యటించడం? వైద్యులతో సమీక్షించడం? రిపోర్టులన్నీ పరీక్షించడం? అత్యుత్తమ వైద్యులతో సంప్రదింపులు జరపడంతో వరుస మరణాలకు కారణం బొడ్రాయి కానేకాదు? మెలియాయిడోసిస్ బ్యాక్టీరియాకి సంబంధమే లేదని తేలిపోయింది. మరేదో బ్యాక్టీరియా ఊరిని పీడిస్తోందని? అధికారుల నిర్లక్ష్యం కూడా వ్యాధి ప్రబలడానికి ఓ కారణమని తేల్చారు మంత్రి. అంతేకాదు? ఎక్కడ నిర్లక్షం జరిగిందో తెలుసుకోవడానికి ఓ కమిటీని సైతం నియమించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సైతం ఊరిలో పర్యటించారు. అపోహలొద్దన్నారు. ఇదేదో రేర్ డిసీజ్‌లా ఉందన్నారు. అధికారులను అప్రమత్తం చేశారు. వరుస మరణాలతో ఎప్పుడేం జరుగుతుందో తెలియక వణికిపోతున్న జనాల్లో ధైర్యాన్ని నింపారు. సో బొడ్రాయి కాదు? దుష్టశక్తులు లేవ్? త్వరలోనే మరణాలకు కారణాలేంటో తేలుస్తామంటున్నారు

## భూటాన్ లో ఆదానీ పెట్టుబడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6, (న్యూస్ పల్స్) అదానీ పవర్, యుటిలిటీ డ్రక్ గ్రీన్ పవర్ కంపెనీలు కలిసి సంయుక్తంగా భూటాన్‌లో 570 మెగావాట్ల జల విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శనివారం కీలకమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ రెండు కంపెనీలు సుమారు రూ. 6 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం అదానీ పవర్, డ్రక్ గ్రీన్ పవర్ కార్ప్ లిమిటెడ్ బూూ (బిల్డ్, ఓన్, ఆపరేట్, ట్రాన్స్‌ఫర్) మోడల్‌లో వాంగ్చు నదిలో గరిష్ట స్థాయి జలవిద్యుత్ ప్రాజెక్టును ప్రారంభించనున్నాయి. ఈమేరకు భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్గే, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ సమక్షంలో ఒప్పంద సంతకాలు జరిగాయని అదానీ కంపెనీ కీలక ప్రకటన చేసింది. వాంగ్చు ప్రాజెక్టులో విద్యుత్ ప్లాంట్, సంబంధిత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు దాదాపు రూ.6,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ప్రాజెక్టు నివేదిక ఇప్పటికే పూర్తవడంతో, 2026 ప్రథమార్ధం నాటికి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. భూమి పూజ చేసిన ఐదు సంవత్సరాలలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు."వాంగ్చు జలవిద్యుత్ ప్రాజెక్ట్ భూటాన్ గరిష్ట శీతాకాల డిమాండ్‌ను చాలావరకు తీరుస్తుంది, ఆ సమయంలో జల విద్యుత్ ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. వేసవి నెలల్లో, ఇది భారతదేశానికి విద్యుత్‌ను ఎగుమతి చేస్తుంది" అని అదానీ పవర్ అఇూ ాః ఖ్యాలియా అన్నారు. భూటాన్‌లో 5,000 మెగావాట్ల జలవిద్యుత్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి అదానీ గ్రూప్, డిజిపిసి మధ్య మే 2025లో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం చేపట్టనున్న మొదటి జలవిద్యుత్ ప్రాజెక్టు ఇది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంలో భవిష్యత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్, ఆఉఖఅ మరిన్ని చర్చలు జరపనున్నారు. అదానీ పవర్ భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ థర్మల్ విద్యుత్ ఉత్పత్తిదారు. ఆఉఖఅ భూటాన్ ఏకైక ఉత్పాదక సంస్థ, ప్రస్తుత ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో 2,500 ఓచి కంటే కొంచెం ఎక్కువగా ఉంది. 2040 నాటికి 25,000 ఓచి ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే భూటాన్ ఆకాంక్షలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. భూటాన్ రాయల్ గవర్నమెంట్, వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ ఓ ఇన్వెస్ట్‌మెంట్స్ కంపెనీ వాటాదారులు. భూటాన్ జల విద్యుత్ వనరులను అభివృద్ధి చేయడంలో ప్రధాన పాత్ర పోషించడానికి 2008లో స్థాపించబడిన ఇది ఇటీవల జల విద్యుత్తును దాటి సౌర వనరులను కూడా ఉపయోగించుకునే దిశగా విస్తరించింది.





నిజామాబాద్ నగరంలోని దుబ్బ సార్వజనిక్ వినాయక శోభాయాత్ర లో పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శోభాయాత్ర రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన టీపిసిసి చీఫ్

అనంతరం ఆగయ్య చౌరస్తాలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ శోభ యాత్ర లో పాల్గొన్న టిపిసిసిఅధ్యక్షులు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్.

పీసీసీ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను అభినందించిన సీఎం

## ఘనంగా మహ్మద్ పీర్ బాబాన్ సబ్ ఉర్సు ఉత్సవాలు

## ఒంటెలు,గుర్రాల పై పీఠాధిపతిని ఊరేగింపు

## గంధం (సందల్)తో దర్గా వద్ద ప్రత్యేక పూజలు



**అందోల్ ప్రజాబలం ప్రతినిధి:**పుల్కల్ కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని,దేవుని కృపకు పాత్రులవుతాని దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబిద్ హుస్సేన్ సత్తారుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ గ్రామం లోని దర్గా వద్ద గత రెండు రోజులు గా హజారత్ మహమ్మద్ బాబాన్ షా వలీ.(ర. హ) దాదా హజాద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో వివిధ జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు చేశారు. శనివారం సాయంత్రం పీఠాధిపతిని ఇంటి నుండి గంధం (సందల్) ఒంటెలు, గుర్రాల పైన కూర్చోబెట్టి బ్యాండ్ మేళాలతో గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. భక్తులతో కలసి ఆయన దర్గా వద్దకు చేరుకొని గంధం సంధాల్, రోజ్ వాటర్, గులాబీ పువ్వులతో దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సాయంత్రం యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా 18 టీములు పాల్గొన్నాయి. దీనిలో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి సంగారెడ్డి, ద్వితీయ బహుమతి సింగూర్ యువ చైతున్య టీంలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా రెడ్డి, దర్గా ఫీఠధాపతి ఇద్దరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో





ముఖ్య అతిథులుగా టేకుర్ దర్గా ఇంతియాజ్ సాహెబ్, జహీరాబాద్ దర్గా హరుణ్ సాహెబ్, బోడ్మట్ పల్లి హషం సాహెబ్, సద్దాం సాహెబ్ కర్ణాటక, గౌస్ సాహెబ్ కర్ణాటక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గోవర్ధన్, రామచందర్ రెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్, వీరారెడ్డి, ఎర్ర గంగారాం, మధుసూదన్, ఎర్ర నాగరాజు, దత్తు, ఎర్ర వెంకట్, మన్నే విజయ్,చెన్నాగౌడ్, ఎర్ర శేఖర్, పి.యదయ్య, దర్గా కమిటీ మెంబెర్స్ సయ్యద్ అజ్మత్, నఖీబ్, ఖయ్యుమ్, ఇస్మాయిల్ సింగూర్ గ్రామ ప్రజలు తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యాపారంగంలో పెట్టుబడులకు దుబాయ్ భూతల స్వర్గం.. సత్యం శ్రీరంగం

## ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో దుబాయ్ నగర నిర్మాణాన్ని మార్గదర్శిగా తీసుకుంటాం..



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 06:** హైటెక్ సిటీలోని అవాసా హెూటల్ లో అమాజా రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక దుబాయ్ ప్రాపర్టీ ఈవెంట్ ను నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ప్రసిద్ధ రాజకీయ జ్యోతిష్యశాస్త్రవేత్త, మిత్రుడు డా. వినీత్ భట్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణ రంగంలో హైదరాబాద్ వాసులు ఇప్పుడు దుబాయి లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు, నిర్మాణరంగంలో రిజిస్ట్రేషన్ లు కూడా ప్రారంభం అయ్యాయని, ప్రపంచానికి నిర్మాణ రంగంలో తలమానికం దుబాయ్ ఉందని, నిర్మాణరంగంలో హైదరాబాద్ కూడా దుబాయ్ తో పోటీపడుతున్నారు. వ్యాపార, నిర్మాణరంగంలో నూతన ఒరవడిలో సృష్టించడంలో దుబాయ్ ముందుంది అన్నారు. ఎగ్జిబిటర్లను కలుసుకొని దుబాయ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్లలో ఉన్న అవకాశాలు, తాజా గోల్డెన్ వీసా విధానాలు మరియు తెలంగాణ, దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగాల పరస్పర అభివృద్ధి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమాజా దుబాయ్ ప్రాపర్టీ షో సభ్యులు, జాయెద్ అలీ, సుల్తాన్, మహమ్మద్ అబ్దుల్లా, నౌర్సినే కెబికయే, ఆయా దెర్రాడ్జ్, అబ్దుల్ మజీద్ తెక్కట్, అబాంబ్ యూస్సేఫ్, అమిన్ ఇబ్రహీం, అనిల్ కుమార్ నాయుడు సుంకర, శ్రీరంగం అర్బన్ సిఎఫ్ఓ పులి నాగరాజు, అంబటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సనగారి కొండల్ రెడ్డి




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 6 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి /మర్పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన చాకలి బిచ్చయ్య (82) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి బిచ్చయ్య అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయలు పంపారు. శనివారం మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. కార్యక్రమంలో

ఈ శ్రీశైలం, యం రాములు, భూమయ్య, నవీన్, మల్లప్ప, యాదయ్య, రాములు, మల్లేశం గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న..శేరి సతీష్ రెడ్డి



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 06:**గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగ కేపీహెబ్ కాలనీ 6వ ఫేస్ నేతాజీ స్పోర్ట్స్ గ్రౌండ్ ఎన్ ఎస్ జి యూత్ అసోసియేషన్, కూకట్ పల్లి క్రాంతి కుమార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకి మనోజ్ చౌదరి, క్రాంతి కుమార్ ఆహ్వానాల మేరకు ముఖ్య అతిధిగా విగ్నేశ్వరుని నిమజ్జన మహెూత్సవానికి విచ్చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, ములుగు భీమ్రావు, గణనాథుడినికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, అన్నదాన నిమజ్జన కార్యక్రమాలని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవ రావు, మేకల మైకేల్, మక్దూం భాయ్,114 %డ%115 డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్,రాజేష్ గౌడ్,దేవసహాయం రవి, కొమ్ముబాబురావు,రేష్మా,వనజ, సరోజ,దేశాల్ మిత్ర మండలి టీం ఎస్ ఎస్ ఆర్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉమ్మడి పుల్కల్ మండలంలో యూరియా కొరత

## తీవ్ర ఆందోళనకు గురవుతున్న ఆయా గ్రామాల రైతులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి( సెప్టెంబర్ 6 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి పుల్కల్ మండలంలో, చాలావరకు రైతులు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు, అష్ట కష్టాలు పడి పంటను సాగు చేసుకుని సకాలంలో సరిపడా ఎరువులు దొరకక, రైతన్నలు అష్ట కష్టాలు పడుతున్నారు, పుల్కల్ మండల కేంద్రంలో ఉదయం 7 గంటల నుంచి, సాయంత్రం 8 గంటల వరకు ఆ షాపుల ముందు రైతన్నలు పడి కాపులు కాస్తున్నారు, ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన, ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటున్నారు తప్ప, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను ఏ ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు, దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు, పంటల సాగు కోసం, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలను తెచ్చి, పంటలు సాగు చేసినప్పటికీ, సకాలంలో దానికి సరిపడా యూరియా లేకపోవడంతో, పంటలు పెరగడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు, పత్తి పంటలకు అన్ని రకాల క్రిమిసంహారక మందులను పిచికారి చేసినప్పటికీ, కేవలం యూరియా సరిపడ లేకపోవడంతో, పంటలు తమ కళ్ళముందే నాశనం అవుతున్నాయని, ఒక మంత్రి గ్రామంలోని పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సరిపడా యూరియా తెప్పించి, మమ్మల్ని మా పంటలను కాపాడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు...



## సింగూరు ఎడమ కాలువకు భారీ గండీలు

## పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతన్నలు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 6 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** ఉమ్మడి పుల్కల్ మండలం తో పాటు అందోల్ మండలం లోని పలు గ్రామాల రైతన్నలు, సింగూరు ఎడమ కాలువ మీద ఆధారపడి, తమ పంటలు సాగు చేసుకుంటారు, అయితే సింగూర్ ప్రాజెక్టులో 16, టీఎంసీల కంటే ఎక్కువ నీరు ఉంటేనే, పంటల సాగుకు నీరు అందించాలనే నిబంధన ఉండడంతో, ప్రాజెక్టులో సరిపడా నీరు లేకపోవడంతో, మరోపక్క సింగూరు ఎడమ కాలువ పునరుద్ధరికరణ పేరుతో, బుష్ కటింగ్ పనులు చేసి వదిలేశారు, రైతులు సింగూరు ఎడమ కాలువ ద్వారా జలాలు వస్తాయని ఎదురుచూస్తూ ఉన్న సమయంలో వర్షాలు పడి ప్రాజెక్టులోకి వరద వచ్చి చేరుతుండడంతో, పంటలకు సింగూరు ఎడమ కాలువ ద్వారా నీరు వదలకపోవడంతో, రైతులు కొంచెం అగ్ర ఆవేశాలకు గురయ్యారు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రత్యేక చొరవ తీసుకొని, తానే స్వయంగా ప్రాజెక్టు వద్దకు వచ్చి, తన చేతుల మీదుగా సింగూరు ప్రాజెక్టు జలాలను ఎడమ కాలువ ద్వారా విడుదల చేశారు, దీంతో రైతన్నలు మరింత ఉత్సాహపడి అధిక మొత్తంలో పంటలు సాగు చేసుకున్నారు, ప్రాజెక్టు ఎగువ భాగంలో వర్షాలు ఎక్కువ పడుతుండడంతో, ప్రాజెక్టులోకి వరద ప్రవాహం ఎక్కువై,అటు ప్రాజెక్టు గేట్ల ద్వారా, ఇటు ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా మరింత నీరు విడుదల చేయడంతో, సింగూరు ప్రాజెక్టు ఎడమ కాలువకు రెండు చోట్ల గండి పడింది, దీన్ని స్వయంగా జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ కాలువను పర్యవేక్షించి, వెంటనే గండి పడిన చోట్ల మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ఆదేశించినప్పటికీ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఏమాత్రం స్పందించక కాలువకు గండిపడి నెల రోజులు గడుస్తున్న,కాలువకు మరమ్మతులు చేపట్టక పోవడంతో, రైతులు సాగు చేసినా పంటలకు నీరు అందకా, మరోపక్క యూరియ సరిపడా అందక పోవడంతో రైతులు ఆగ్రహావేశాలకు గురవుతున్నారు, తమ పంటలు కళ్ళముందే నీరు లేక యూరియా లేక పంటలు పాడైపోతున్నాయని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కాల్వకు మరమ్మతులు చేపట్టి అలాగే ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు

## వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06** : వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ -2007,రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా/మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు.ఆఫ్లైన్ లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా ని లి ఎ ి ఎ ే ఎ ి ం ద ్ ని , ఈ నేపథ్యంలోటి.ఎస్.సి.ఎం.ఎం.ఎస్.పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్యల పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న సెర్ఫ్ అడిషనల్ సీఈవో



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తేదీ:06-09-2025 శనివారం రోజున సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ ప్రవర్టీ ( సెర్ఫ్ ) అడిషనల్ సీఈవో, ఐఏఎస్ అధికారిని కాత్యాయని దేవి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర దేవస్థానం ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మంటపట్లో వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని కాత్యాయని దేవికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, నూగురి నరేందర్, ఫోటో కాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ నూతన ఈవో కు ఆలయ ఉద్యోగుల సన్మానం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ( ఈవో ) రమాదేవి తమ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగులు ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అందరూ పాల్గొని, నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

## రాజన్న సన్నిధిలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్ సీతాలక్ష్మి పూజలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున సుప్రసిద్ధ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్ ఐఏఎస్ అధికారిని సీతాలక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శన అనంతరం నాగిరెడ్డి మంటపంలో వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ( ఈవో) రమాదేవి సీతాలక్ష్మికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ సహాయ నిర్వహణ అధికారి జి. అశోక్ కుమార్, రాజన్న ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగురు నరేందర్, సీనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, మరియు రాజన్న ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి అంబులెన్స్ వితరణ.

### ఆస్పత్రి అధికారులకు అంబులెన్స్ ను అందజేసిన బిజెపి వెహికల్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి శనివారం రోజున అంబులెన్స్ ను అందించారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం వెహికల్ ఇంచార్జ్ సాంబాయి పల్లి శ్రీనివాస్ రెడ్డి అంబులెన్స్ తో పాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగపడనుంది. పండి సంజయ్ కుమార్ గతంలోని వేములవాడ సహా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆస్పత్రులకు మూడు కోట్ల రూపాయల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్మెంట్లను లను అందించారు. కరోనా సమయంలోనే వేలాదిమందికి రెమిడీసీవర్ ఇంజక్షన్లను, పి పి ఈ కిట్లను అందజేసే ప్రాణం పోశారు. బిజెపి సురక్ష పేరిట వేలాది మందికి ఉచితంగా క్రాన్సాట్రేటర్స్, రక్తదానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దాదాపు ఐదు కోట్ల రూపాయల విలువైన వైద్య పరికరాలను అందించేది ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడ సహా పలు ప్రభుత్వాసుపత్రులకు అందించనున్నారు. బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గత నెల రోజుల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు, సరస్వతి శిశు మందిర్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కూడా పూర్తి చేయడం జరిగింది.

## ఛత్రపతి శివాజీ ఉస్తావా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గణేష్ నిమర్జనం



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 06:**శ్రీ ఛత్రపతి శివాజీ ఉస్తావా కమిటీ జహీరాబాద్ అల్గోల్ గ్రామం లో అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రులు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో ఆ గణనాథుడికి పూజలు చేసి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నారు అనంతరం లడ్డు వేలం పాట వేశారు వేలంపాటలో చాలామంది గ్రామస్తులు పాల్గొని లడ్డును దక్కించుకోవాలని చూశారు కానీ ఆ గణనాథుడు ఆశీస్సులు ఎప్పుడైనా ఒక్కరికే ఉంటాయని తెలియజేస్తూ శివారెడ్డి అనే వ్యక్తి 80,000 అక్షరాల ఎనభై వేల రూపాయికి కైవసం చేసుకున్నారు గత సంవత్సరం కూడా వారు తీసుకోవడం జరిగింది తదుపరి లడ్డూ తీసుకున్నాక తనకు చాలా మంచి జరిగిందని ఈ సంవత్సరం ఎలాగైనా తీసుకుంటానని ముందుకు వచ్చారు ఆశీర్వాదం ఉన్నందుకే తను కైవసం చేసుకున్నాడు. తదుపరి మరొక్క లడ్డును కొత్లాపూర్ గ్రామం మర్పల్లి మండల్ వికారాబాద్ డిస్ట్రిక్ సంబంధించిన వ్యక్తి సానికే రవీందర్ రెడ్డి లడ్డును దక్కించుకున్నారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా గ్రామంలో వెలిసిన గణనాథుడి మహిమలు తెలిసి మీరు మా గ్రామం కి విచ్చేసి లడ్డుని దక్కించుకున్నందుకు మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు గణపతి నిమర్జనం సమయంలో శక్తి టీం మహిళలు చాలా చక్కగా నృత్యాలు చేశారు చిన్నపిల్లలు మంచి మంచి స్కిట్లతో గ్రామ ప్రజలందరినీ తమ వైపు తిప్పుకున్నారు పెద్దవారు ఆటపాటలతో అలరించారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జి. ఎం ను సన్మానించిన ఎస్.సి, ఎస్.టి సంఘం నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 6:**మందమర్రి ఏరియా నూతన జి.యం గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్.రాధాకృష్ణని శనివారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు జి.ఏం కార్యాలయంలో మర్యాద పుర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ సెక్రెటరి కనుకుల తిరుపతి, ఉపాద్యక్షులు దాసరి సుదర్శన్, కార్యదర్శి నాయిని శ్రీనివాస్, అసం శంకర్, పురుషోత్తం, కల్వల శ్రీనివాస్, పున్నం, పోషం, కృష్ణ, పుల్యాల సతీష్, సతీష్ లు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో యువకుడు ఆత్మహత్య



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 6:**మందమర్రి పట్టణంలోని యాపల్ ఏరియాలో నివసిస్తున్న గంధం వేణు (32) అనే యువకుడు అనారోగ్య సమస్యల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ మందమర్రి ఎస్.ఐ శివనీతి రాజశేఖర్ తెలిపారు.

సంఘటన వివరాలను శనివారం పత్రికలకు విడుదల చేసారు.

మృతుడు, గంధం వేణు (వయసు 32, కులం: బెస్త, వృత్తి: డ్రైవర్), గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో మరియు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాతన్నారు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు మరణించడంతో, అప్పటి నుండి అతని బాగోగులను అతని అన్నలు మరియు అక్క చూసుకుంటున్నారనీ తెలిపారు. శుక్రవారం రాత్రి, మృతుడు తన సోదరుడు గంధం రమేష్‌తో కలిసి భోజనం చేసిన అనంతరం, నిద్రపోతానని చెప్పి తన గదిలోకి వెళ్ళాడనీ శనివారం ఉదయం ఎంతసేపటికీ వేణు బయటకు రాకపోవడంతో, అతని సోదరుడు రమేష్ గదిలోకి వెళ్లి చూడగా, ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడన్నారు.

మృతునికి ఒక అక్క, ఇద్దరు అన్నలు ఉన్నారు. అతనికి ఇంకా వివాహం కాలేదనీ.

ఈ సంఘటనపై మృతుని అన్న గంధం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## వినాయక శోభాయాత్రలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామం కొత్త కొత్త కాలనీసెంటర్ లో అత్యంత భక్తిశ్రద్ధలతో భారీ సెట్టింగ్ లతో గణనాథుడు కొలువై నవరాత్రి పూజలు, ఉత్సవములు జరుపుకొని శనివారం నాడు తన మాతృమూర్తి గంగమ్మ ఒడిలో నిమజ్జనం జరుపుకోవడానికి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు. శాంతియుత వాతావరణం లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవములు జరిపిన కమిటీ సభ్యులను మల్లి బాబు యాదవ్ అభినందించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో నగరాలలో పల్లెలలో గతంలో వినాయక మండపాలు కేవలం ఒకటి రెండు మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు ఒకే వీధిలో రెండు మూడు విగ్రహాలను నెలకొల్పడం చాలా మంచి సాంప్రదాయమైనప్పటికీ, ప్రశాంతమైనవాతావరణంలో ఉత్సవాలు జరిగితే సంతోషంగా ఉంటుందని, తెలిసి తెలియక కొంతమంది అల్లరి చేస్తేనే ఇబ్బందులు ఎదురవుతాయని, ఎక్కడ అలాంటి ఘర్షణకు అవకాశం ఇవ్వకూడదని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని జరుపుకోవాలని యువకులకు సూచించారు. గణనాథుడు కొలువైన రోజు నుండి గ్రామాలలో వాతావరణం అనుకూలంగా ఉండి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులో కుంటలు నిండిపోయాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో కూడా గణనాథుని ఆశీర్వాదాలు వల్ల గ్రామాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంట లతో, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, భగవంతుని ప్రార్థిస్తున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ ని గణనాథునికి నీరాజనాలు సమర్పించారు. మీ అమ్మ దగ్గరకు వెళ్లి మళ్లీ రావయ్యా అని, గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కు జై అంటూ నినాదాలతో గణనాథుని కి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల లక్ష్మీనారాయణ, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు, బోడ గణేష్, గూగులోతు కిషన్ బోడ రాజు,పాడిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్ బోడ గణేష్, తురక బిక్షం రాయల ఉపేందర్, తురక రవి,హరి , గొడుగు సాయి మంజుల వెంకన్న భాస్కర్, బత్తుల ఉమారాజు, మంజుల రామారావు గంట శ్రీను, బత్తుల వెంకన్న,ఎంద్ర సత్యం, గుగులోత్ రవి, మరియు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# ఈ. ఎం. ఆర్. ఎస్, క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి.






**కోనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల నందుగల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది, శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ సీతా లక్ష్మి, వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ విప్ ఆది కలిసి కబడ్డీ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మంత్రి, విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీని స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానం చేశారు.

ఇట్టి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కు తెలంగాణ రాష్ట్రం నుండి 23 ఏకలవ్య పాఠశాలలకు చెందిన సుమారు 1100 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06** : వినాయక నవరాత్రుల అనంతరం శోభయాత్ర నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజలందరూ సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఇందారం పంచాయతీ సెక్రెటరీ సుమన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేష్ శోభాయాత్ర కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్ మ్యాప్ రూపొందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని,తదనగుణంగా రూపొందించిన రూట్ మ్యాప్ ను ఆయా మండళ్ల నిర్వాహకులు అనుసరించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశాలలో విద్యుత్, మత్స్యశాఖ,పోలీస్,రెవెన్యూ సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా జరిగే విధంగా మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని,భద్రత దృష్ట్యా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాలలో క్రేన్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాయుడు పేటలో వినాయక నిమజ్జన మహోత్సవం



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 5 (ప్రజాబలం)** ఏదులాపురంమున్సిపాలిటీ : నాయుడు పేట మున్నేరు పరివాహక ప్రాంతంలో నిమజ్జన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేసి సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు సజావుగా నిమజ్జన కార్యక్రమం కొనసాగింది మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్వయంగా పర్యవేక్షణ చేయడంతో భక్తులు నిశ్చింతగా నిమజ్జనంలో పాల్గొన్నారు. ప్రతి మూలలో పోలీసు బందోబస్తు, లైటింగ్, తాగునీటి సదుపాయాలు, వైద్య శిబిరం వంటి ఏర్పాట్లు ఉండటంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు ఇంత చక్కగా ఏర్పాట్లు చేసినందుకు మాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు అంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. నిమజ్జన ఘట్టం మొత్తం పండుగ వాతావరణంలో సాగింది.

# సిరిసిల్ల జేఎన్టీయూ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడిన కేటీఆర్.

**జేఎన్టీయూ విసి, సాంకేతిక విద్య కమిషనర్ తో మాట్లాడిన కేటీఆర్.**

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచన.**

**రాష్ట్ర ప్రభుత్వం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం శాశ్వత భవనాల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వానికి కేటీఆర్ డిమాండ్.**



***విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరగతులకు ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్, జేఎన్టీయూ విసి.***

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సిరిసిల్ల స్థానిక ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సిరిసిల్లలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ హయాంలో ప్రారంభించిన జేఎన్టీయూ సిరిసిల్ల ఇంజనీరింగ్ కాలేజీకి అవసరమైన శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వేములవాడ లోని డిగ్రీ కాలేజీలో కొనసాగుతున్న ప్రస్తుత తాత్కాలిక తరగతి గదులకు తాళం వేయడంతో విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల పై పత్రికల్లో వచ్చిన వార్తను ఆయన సీరియస్ గా తీసుకున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేటీఆర్ వెంటనే రంగంలోకి దిగారు. జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి తో పాటు, సాంకేతిక విద్య కమిషనర్ కు ఫోన్ చేసి మాట్లాడారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని, త్వరగా శాశ్వత భవనాలకు అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటివరకు ప్రస్తుతం నడుస్తున్న తీరుగానే స్థానిక అగ్రహారంలోని డిగ్రీ కాలేజ్ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెంటనే కాలేజీతో అవసరమైన ఒప్పందం చేసుకొని పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను చెల్లించాలని చూడాలని కోరారు. ఈ అంశంలో సానుకూలంగా స్పందించిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించడంతోపాటు తరగతిలో ఎలాంటి అంతరాయము లేకుండా విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం2021 సంవత్సరంలో సిరిసిల్లలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ని మంజూరు చేసింది. దీనికోసం రూపాయలు 402 కోట్లు కేటాయించారు. మొదటి విద్యా సంవత్సరంలో 360 మంది విద్యార్థులతో తరగతులు ప్రారంభించారు. ప్రస్తుతం సుమారు 1032 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 700 మందికి హాస్టల్ వసతి కూడా కల్పించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయ్య వరకు డిగ్రీ కాలేజీలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నారు. అయితే కాలేజీ కమిషనర్ నుంచి తాత్కాలిక వసతి పొడిగింపు ఉత్తర్వులు రానందున, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ తరగతి గదులకు తాళం వేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని తెలుసుకున్న కేటీఆర్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీల, టీచింగ్ మరియు వసతికి సంబంధించిన ఈ సమస్యను పరిష్కరించడానికి జేఎన్టీయూ అధికారులు జులై నెలలోనే కాలేజీ కమిషనర్కు ప్రతిపాదన పంపినప్పటికీ, ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు. వెంటనే ఈ అంశంలో తగిన అనుమతులు ఆదేశాలు స్థానిక డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కి ఇవ్వాలని కేటీఆర్ సూచించారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 2023 లోనే మండేపల్లి గ్రామంలో 20 ఎకరాల స్థలం కేటాయించినందున, అక్కడ త్వరగా శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ సమస్యపై ప్రభుత్వ అధికారులు తక్షణమే దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ అంశంలో వందలాది విద్యార్థుల సమస్యలపై వేగంగా స్పందించి ఉన్నతాధికాలతో మాట్లాడిన కేటీఆర్ కు విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# గణేష్ శోభాయాత్ర లో పాల్గొన్న కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్06 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 19 డివిజన్ లో గణేష్ శోభాయాత్రను హాజరైన కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 రోజుల పాటు భక్తితో నవరాత్రి ఉత్సవాలను చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## బాక్సింగ్ క్రీడాకారులకు శాప్ ఛైర్మన్ అభినందన

తిరుపతి:నేషనల్ కరాటే, కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో రాణిస్తున్న తిరుపతికి చెందిన పలువురు క్రీడాకారులను శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. ఈ సందర్భంగా కిక్‌బాక్సింగ్ క్రీడాకారిణులు దొడ్డ విద్యశ్రీ, దొడ్డ విష్ణు ప్రియ, సి.జానవి, కరాటే క్రీడాకారుడు డి.అభినాధ్‌లు ఆయా అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి శాప్ ఛైర్మన్‌ను శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వారు సాధించిన విజయాలను వివరించారు. చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఆగస్టు 27 నుంచి 31వ తేదీ వరకూ జరిగిన చిల్డ్రన్స్ అండ్ క్యాడెట్స్ నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్, ఆగస్టు 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకూ హర్యానాలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రోత్సహిస్తూ భవిష్యత్తులో మరింతగా మెరుగ్గా రాణించి అత్యధిక పతకాలు సాధించాలని అభినందించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com